www.samajikatelanganadaily.in
APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక

Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, < Mahbub Nagar, Khammam, Medak, Nizamabad

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 252 | శనివారం 03-05-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



**మెడే వర్ధిల్లాలి**

ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమిలేదు- బానిససంకెళ్లు తప్ప
డా పొదిల వెంకట్
{Ex జేఏసీ చైర్మన్
AITUC
NATCO Pharma Ltd
NAGARJUNA SAGAR}








### తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా

# మిస్ వరల్డ్ పోటీలు

- తెలంగాణ రైజింగ్‌కు ఊతం
- హైదరాబాద్‌లో మే 7 నుంచి 31 వరకు ఈ పోటీలు
- తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక, ఆధ్యాత్మిక, మెడికల్, సేఫ్టీ టూరిజం
- ప్రపంచానికి తెలియజేసేలా కార్యక్రమ ప్రణాళికులు
- సీఎం ఆదేశాలతో ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్సామాజిక తేలంగాణ న్యూస్ మే 2**

మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న 72వ మిస్‌వరల్డ్ 2025 పోటీలను తెలంగాణ ప్రత్యేకతలను ప్రపంచానికి తెలిపేలా, అంతర్జాతీయంగా తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ పెంచేలా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేసింది. ఈ పోటీలను సువర్ణ అవకాశంగా -మిగతా 2 లో

## కులగణనలో తెలంగాణను

# మోడల్‌గా తీసుకోండి

### కులగణనపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రజెంటేషన్

**కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ ఏకగ్రీవ తీర్మానం**
**హాజరైన అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్, సుఖ్వీందర్ సింగ్**
**మూడు అంశాలపై తీర్మానాలు**
**సీడబ్ల్యూసీ అభినందనలు**





**న్యూఢిల్లీ సామాజిక తేలంగాణ న్యూస్ మే 2**

దేశవ్యాప్తంగా చేపట్టబోయే కులగణనలో తెలంగాణను కేంద్ర ప్రభుత్వం మోడల్‌గా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవ తీర్మానం చేసింది. శుక్రవారం నాడిక్కడ అక్బర్ రోడ్‌లోని ఏఐసీసీ ఓల్డ్ ఆఫీస్‌లో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు ఏఐసీసీ శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్, తెలంగాణ నుంచి సీడబ్ల్యూసీలో సభ్యులుగా ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహ, -మిగతా 2 లో




## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**హైదరాబాద్ సామాజిక తేలంగాణ న్యూస్ మే 2**

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం దోస్త్ షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రూ. 200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. -మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇండ్లు 500

## చదరపు అడుగులకు మించొద్దు

- పట్టణ ప్రాంతపు నియోజకవర్గాల్లో 500 ఇండ్లు
- ఈనెల 5 నుంచి 28 మండలాల్లో భూభారతి అమలు
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
  వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, ఎస్పీలకు మంత్రి పొంగులేటి ఆదేశం



**హైదరాబాద్ సామాజిక తేలంగాణ న్యూస్ మే 2**

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ఎంత వరకు పూర్తయితే అంతవరకు ఏ రోజుకారోజు ఇన్‌చార్జి మంత్రుల నుంచి లబ్ధిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి -మిగతా 2 లో

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం



- యుద్ధం వస్తుందన్న భయంలో పాలకులు
- 2 నెలలకు సరకులు సిద్ధం చేసుకోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ, సామాజిక తేలంగాణ న్యూస్ మే 2**

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి -మిగతా 2 లో




# కులగణనలో తెలంగాణను మోడల్‌గా తీసుకోండి

(మొదటి తరువాయి)

మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్. రఘువీరారెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సుమారు రెండు గంటల వరకు సాగింది. ఈ భేటీలో పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్ బలమైన రిప్లై ఇవ్వడం, ఓబీసీ కులగణన, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం క్యాప్‌ను ఎత్తి వేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ దిశలో పలు తీర్మానాలు చేశారు. టెర్రరిస్ట్‌లకు అండగా నిలుస్తున్న పాకిస్తాన్‌పై కేంద్రం ఏ చర్య తీసుకున్నా ..అందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంటుందని సీడబ్ల్యూసీలో తీర్మానం చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన కుల గణనను కేంద్రం పరిగణనలోకి తీసుకొని%ొ% దేశ వ్యాప్త కులగణన చేపట్టాలని మరో తీర్మానం చేశారు. వీటితో పాటు రిజర్వేషన్లపై ఉన్న క్యాప్‌ను 50 శాతానికి పరిమితం చేయకుండా, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు.

**కులగణనపై ప్రధానచర్చ..**

కుల గణనపై ప్రధానంగా చర్చించినట్టు సీడబ్ల్యూసీ మీటింగ్‌లో పాల్గొన్న నేతలు మీడియాకు తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాత ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కులగణన జరగాలనే డిమాండ్ ను కేంద్రం ముందు పెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కులగణన మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని తీర్మానం చేసినట్టు చెప్పారు. కేవలం కులగణనపై కేంద్రం ఫోకస్ పెట్టకుండా%ొ% తెలంగాణ ఫార్మాట్ లో ఆర్థికం, రాజకీయం, సామాజిక, విద్య తదితర అన్ని అంశాలపై సమగ్ర సర్వే చేయాలన్నారు. పుల్వామా ఘటనపై కూలంకషంగా చర్చించినట్టు చెప్పారు. ఇన్నిరోజులు అయినప్పటికీ ఉగ్రవాదులకు అండగా నిలుస్తోన్న పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఈ ఉగ్రదాడిపై నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌కు ప్రధాని రాకుండా అమిత్ షాను సమావేశానికి పంపడాన్ని కాంగ్రెస్ ఖండిస్తుందని స్పష్టం చేశారు. ప్రధానికి దేశ భద్రత కంటే ముఖ్యమైన సమావేశం ఇంకేముందో దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై చర్చ జరిగిందని వెల్లడించారు.

**కుల గణనపై సీఎం రేవంత్ ప్రజెంటేషన్ : ప్రశంసించిన సీడబ్ల్యూసీ**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. కుల గణనలో అవలంబించిన విధానాన్ని పార్టీ అగ్రనేతలు, సీడబ్ల్యూసీ నేతలకు వివరించారు. పౌర సమాజం, మేధా వులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియ లో భాగస్వాముల్ని చేసినట్టు చెప్పారు. ఫైనల్‌గా వివిధ రాష్ట్రాలు అను సరించిన విధానాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సుమారు 75 ప్రశ్నలతో ఫార్మాట్ కాపీని సభ్యులందరికీ అందజేశారు. అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాలు సేకరించామన్నారు. అలా కులగణన నమోదులో పారదర్శకత, ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయ అంశాలను పొందుపరిచిన వివరాలను తెలిపారు. సర్వేను కచ్చితంగా అమలు చేయడానికి, లక్ష మందికి పైగా శిక్షణ పొందిన సిబ్బందిని ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించా మన్నారు. మొత్తం 94,261 ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజించిందని, ప్రతి బ్లాక్‌కు సుమారు 150 గృహాలను కవర్ చేసేలా మార్క్ చేసి ప్రజల నుంచి సమాచారం సేకరించినట్టు తెలిపారు. 50 రోజుల్లో సర్వే పూర్త యిందని, పట్టణాలు విస్తరించడంతో పాటు వలసలు ఉండడంతో కొత్తగా ఎన్యుమరేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని వివరించారు. మొత్తం రెండు దశల్లో ఈ సర్వేను పూర్తి చేసి, పూర్తి వివరాలను డేటా రూపంలో రికార్డు చేసినట్టు వెల్లడించారు. అగ్రనేత రాహుల్ గాంధీ సూచనలు, సలహాలతో.. ఈ ఏడాది ఫిబ్రవరి 2న తెలంగాణ క్యాబినెట్ ఈ కుల గణనకు ఆమోదం తెలిపిందని, 16వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టినట్టు చెప్పారు. అయితే%ొ% దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభు త్వం విజయవంతంగా చేపట్టిన కుల గణనను అగ్రనేతలు ప్రశంసించారు. పారదర్శకంగా%ొ% తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని ఫాలో కా వాలని తీర్మానం చేశారు. జాతీయ స్థాయిలో చేసే కులగణనలో తెలంగా ణ మోడల్‌ని కేంద్ర ప్రభుత్వం ఫాలో కావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**తెలంగాణ కుల గణన సామాజిక విప్లవానికి నాంది: రేవంత్ ట్వీట్**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీడబ్ల్యూసీ భేటీ అనంతరం సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. జన గణనలో కుల గణనకు తెలంగాణ మోడల్ ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ తీర్మానం చేసినట్టు వెల్లడించారు. 'నాలుగు గోడల మధ్య.. నలుగురి ఆలోచనలతో కాకుండా.. మొత్తం పౌర సమాజం మమేకమైందన్నారు. తెలంగాణ మేధావులతో సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా కులగణన చేపట్టాం. ఇది ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది. ఈ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం గర్వంగా ఉంది. అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా కుల గణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్టను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మరొక్కసారి నా అభినందనలు.' అని ట్వీట్ చేశారు.

# తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి తరువాయి)

మలుచుకొని పెద్దఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించేలా ప్రయత్నాలు చేస్తుంది. "ప్రపంచం కళ్లన్నీ తెలంగాణ వైపే!" అనే స్లోగన్‌తో ఈ ఈవెంట్ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలవనుంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ మధ్య మిస్ వరల్డ్ పోటీల కంటెస్టెంట్లు హైదరాబాద్‌కు రానున్నారు. సుమారు 120 దేశాల నుంచి వారు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక ఆకర్షణలు, మెడికల్, సేఫ్టీ టూరిజం, తెలంగాణ గ్రోత్ స్టోరీ, ఇతర ప్రత్యేకతలు ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక థీమ్స్, టూరిస్ట్ సర్క్యూట్లు రూపొందించారు.



మిస్ వరల్డ్ 2025 కార్యక్రమం.. ప్రయాణ ప్రణాళికలు, వేదిక

-12.05.2025:బుద్ధిష్టు ఆధ్యాత్మిక పర్యటన

ఈ వేడుకల్లో భాగంగా నాగార్జునసాగర్‌లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును, బుద్ధిష్ట్ థీమ్ పార్కును ప్రపంచానికి తెలియజేసేలా బుద్ధిష్టు ఆధ్యాత్మిక పర్యటన చేపడతారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే యువతులు బుద్ధవనం ప్రాజెక్టును మే 12న సందర్శిస్తారు.

-12.05.2025:హైదరాబాద్ హెరిటేజ్ వాక్

హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్, లాడ్ బజార్‌లలో "హెరిటేజ్ వాక్ " నిర్వహిస్తారు.

-13.05.2025: చౌమల్ల ప్యాలెస్ సందర్శన

హైదరాబాద్‌కే తలమానికంగా నిలుస్తున్న ప్యాలెస్‌ను సందర్శిస్తారు. అక్కడ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్‌ను తిలకిస్తారు.

-14.05.2025: వరంగల్ హెరిటేజ్ సందర్శన

గ్రూప్ 1లోని మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడి, వరంగల్ పోర్ట్‌ను సందర్శిస్తారు.

-14.05.2025: రామప్ప ఆలయ సందర్శన

గ్రూప్ 2లోని మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యాన్ని తిలకిస్తారు.

15.05.2025: యాదగిరి గుట్ట ఆలయ సందర్శన

గ్రూప్ 1లోని మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు ఆధ్యాత్మిక టూరిజంలో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు.

-15.05.2025: హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్

గ్రూప్ 2లోని మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు.

-16.05.2025: మెడికల్ టూరిజంపై పరిచయం

వివిధ దేశాల నుంచి రోగులను ఆకర్షించే ఉద్దేశంతో మెడికల్ టూరిజంను చేపడతారు. హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో నిర్వహించే మెడికల్ టూరిజం ఈవెంట్‌కు గ్రూప్ బి1 మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు హాజరవుతారు. హైదరాబాద్‌లోని ఆధునిక ఆస్పత్రుల ప్రత్యేకతలను వారికి వివరిస్తారు.

-16.05.2025: పిల్లల మర్రి వృక్ష సందర్శన

గ్రూప్ బి2 మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు.

-16.05.2025: ఎక్స్పీరియం ఎకో పార్క్ సందర్శన

గ్రూప్ బి2 మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సాయంత్రం హైదరాబాద్ నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియన్ ఎకో పార్కును సందర్శిస్తారు.

-17.05.2025: మిస్ వరల్డ్ ఆటల తుది పోటీలు

మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీల్లో పాల్గొంటారు.

-17.05.2025: రామోజీ ఫిలిం సిటీ సందర్శన

ప్రపంచంలోనే పెద్ద ఫిలిం సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిలిం సిటీని మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శిస్తారు.

-18.05.2025: సేఫ్టీ టూరిజం

మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను , ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనిషియేటివ్స్‌ను పరిశీలిస్తారు.

-18.05.2025: సచివాలయ సందర్శన

మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్‌బండ్‌పై ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే బి ఫండే కార్నివాల్ ను సందర్శిస్తారు.

-20.05.2025

21.05.2025: కాంటినెంటల్ ఫినాలే

మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లను కాంటినెంటల్ క్లస్టర్ ఆధారంగా స్ట్రీమ్ లైన్ చేసేందుకు

రీజియన్ బి స్పెసిఫిక్ ఫాస్ట్ బి ట్రాక్ సెలెక్షన్స్ నిర్వహిస్తారు.

-20.05.2025 లేదా 21.05.2025: ఐపీఎల్ మ్యాచ్‌కు హాజరు

ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌కు గ్రూప్ బి1 కంటెస్టెంట్లు హాజరవుతారు.

-21.05.2025: తెలంగాణ కళాకారులచే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్‌షాప్

గ్రూప్‌బి2 కంటెస్టెంట్లు శిల్పారామంలో తెలంగాణ కళాకారులచే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్‌షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

-22.05.2025: మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే

మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలేలో కంటెస్టెంట్లు పాల్గొంటారు.

-23.05.2025: హెచ్ 2 హెచ్ ఛాలెంజ్ ఫినాలే

హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫినాలేలో కంటెస్టెంట్లు పాల్గొంటారు.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

(మొదటి తరువాయి)

మే 29న ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్‌మెంట్ జరగనుంది. ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు మే 30 నుంచి జూన్ 6వ తేదీలోపు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ దరఖాస్తుల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది. సెకండ్ ఫేజ్‌లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 13న రెండో దశ సీట్లు కేటాయించనున్నారు. జూన్ 13 నుంచి 18వ తేదీ లోపు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. థర్డ్ ఫేజ్ దరఖాస్తుల ప్రక్రియ జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు కొనసాగనుంది. రిజిస్ట్రేషన్‌కు రూ. 400 చెల్లించాలి. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు జరగనుంది. జూన్ 23 నుంచి 28 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. జూన్ 30 నుంచి డిగ్రీ ఫస్టియర్ తరగతులు ప్రారంభం కానున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

(మొదటి తరువాయి)

కె.రామకృష్ణారావుతో కలిసి మంత్రి కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నా కూడా రద్దు చేస్తామన్నారు. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5 నుంచి 20 వరకు జిల్లాకొక మండలం చొప్పున 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4న జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారనీ, అందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, గృహనిర్మాణ శాఖ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సీసీఎల్ఏ డైరెక్టర్ మకరంద్, గృహనిర్మాణ కార్పొరేషన్ ఎమ్‌డీ వీపీ గౌతమ్, లా అండ్ ఆర్డర్ డీఐజీ మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం

(మొదటి తరువాయి)

తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు-చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు-ఉల్‌హక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు-, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## ఉగ్రవాద సంస్థలతో పాక్ సంబంధాలు నిజమే

**బిలావల్ భుట్టో**

**న్యూఢిల్లీ** సామాజిక తెలంగాణ న్యూస్ మే 2

ఉగ్రవాదుల విషయంలో పాకిస్థాన్ మరోసారి నిజాలు వెళ్లగక్కింది. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనంటూ ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ బిలావల్ భుట్టో అంగీకరించారు. ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని స్వయంగా ఆ దేశ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. తాజాగా బిలావల్ భుట్టో కూడా ఇదే విషయాన్ని అంగీకరించారు. రక్షణ మంత్రి చెప్పిన ప్రకారం.. పాక్‌కు గతం ఉందనేది రహస్యం కాదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. దాని ఫలితంగా పాక్ చాలా నష్టపోయిందన్నారు. ఆ పరిణామాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి అంతర్గత సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. పాకిస్థాన్ తీవ్రవాద చరిత్ర తిరస్కరించలేనిదని వ్యాఖ్యానించారు. అయితే, అది తమ దేశ చరిత్రలో ముగిసిన అధ్యాయమని.. ఒక దురదృష్ట భాగం అని పేర్కొన్నారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ సామాజిక తెలంగాణ మే 2**

దేవరకొండ పట్టణ కేంద్రంలో గల బచ్పన్ & ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం వెలు బడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే బాలు నాయక్ సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ శుక్రవారం మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రైవేట్ సంస్థలు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల సిబ్బందిని అధ్యాపకులను విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రైవేట్ &









ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించడం ప్రజా ప్రభుత్వం పనితీరు కు గీటు రాయని, ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్య నేర్పడంలో కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని నేటి బాలలు దేశ భవితకు పునాదులని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినందుకు వారి తల్లిదండ్రుల ప్రోత్సహం కూడా ఎంతో ఉంటుందని, వారి తల్లిదండ్రులకు కూడా నాయొక్క అభినందనలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జంగయ్య మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి వి దేవేందర్ నాయక్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ పున్న వెంకటేశ్వర్లు ఎల్ కృష్ణయ్య కొర్ర రామ్ సింగ్ నాయక్ కిన్నెర హరికృష్ణ పాపా నాయక్ సురేందర్ రెడ్డి పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ, సామాజిక తెలంగాణ మే 2**

దేవరకొండ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 205 మంది లబ్ధిదారులకు రూ. 68 లక్షల 78 వేల రూపాయలు విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ ఎఫ్ పేద ప్రజలకు వరమని, గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఎంపీల కార్యాలయ వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని, గత ప్రభుత్వంలో





లబ్ధిదారులకు కనీసం సీఎం ఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అనారోగ్య కారణాలతో ప్రైవేటు కార్పోరేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నమని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల తెరాస పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్ లో కూడా అవినీతికి పాల్పడిందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి పేదవాడినీ ఆదుకోవాలని సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను కూడా స్వయంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పిఎసిఎస్ చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పలు మండలాల అధ్యక్షులు మాజీ జడ్పీటీసీలు ఎంపీటీసీలు ఎంపీపీలు సర్పంచులు కో ఆప్షన్స్ సభ్యులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు.

**ఏఈ చక్రపాణి.**

**మహేశ్వరం, మే 2, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**



మహేశ్వరం మండల పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మహేశ్వరం విద్యుత్ ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం కందుకూరు 132 కెవి లైన్లు వేయుటకు మరమతులలో భాగంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఇమామ్ గూడ, హర్షగూడ, ప్రజయ్ విల్లాస్ లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# రైలు కింద పడి యువకుడి సూసైడ్

**సామాజిక తెలంగాణ మే2 మంచిర్యాల జిల్లా (ప్రతినిధి S జెలంధర్ )**



మంచిర్యాల– రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ల మధ్య శుక్రవారం నస్పూర్ మండలం తీగల్ పహాడ్లోని శ్యామ్నగరు చెందిన పైడి దుర్గాప్రసాద్ గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దుర్గాప్రసాద్ పెయింటర్ గా పనిచేస్తున్నారు. మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.

# క్రాక్స్ గ్లోబల్ అంబాసిడర్ గా రష్మిక మందాన్న ఎంపిక..

**బషీర్ బాగ్, మే 02 (సామాజిక తెలంగాణ):**



భారతదేశంలో క్రాక్స్ నిర్వహించే 'యువర్ క్రాక్స్, యువర్ స్టోరీ, యువర్ వరల్డ్' క్యాంపెయిన్ కు రష్మిక నాయకత్వం వహిస్తుంది. ఐకానిక్ క్లాసిక్స్ రేంజ్, జిబ్బిట్జ్" ఆకర్షణల ద్వారా అభిమానులను స్వీకరించడానికి రష్మిక ప్రేరేపిస్తుంది. ఫన్ అండ్ ఇన్నోవేటివ్ ఫుట్ వేర్ లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న సంస్త క్రాక్స్. అద్భుతమైన డిజైన్ మన్నికతో ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆదరణ చూరగన్న క్రాక్స్... ఇప్పుడు భారతదేశంలో మొట్టమొదటి బ్రాండ్ అంబాసిడర్ గా నేషనల్ క్రష్ రష్మికను సెలెక్ట్ చేసుకుంది. భారతీయ సినిమాలో రష్మిక మందాన్న వైవిధ్యమైన డైనమిక్ పాత్రలతో భారీ స్థాయిలో అభిమానుల్ని కలిగి ఉంది. అన్నింటికి మించి రష్మిక సినీ ఇండస్ట్రీలో అత్యంత ఫేవరెట్ హీరోయిన్ గా ఉంది. బహుముఖ ప్రజ్ఞ, నిజమైన వ్యక్తిత్వం, స్టైల్ ని ఎల్లవేళలా ఫాలో అయ్యే రష్మికకు క్రాక్స్ కు సరైన మ్యాచ్గా మార్చేసాయి. ఈ సందర్భంగా క్రాక్స్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్ హెడ్ శ్రీ యాన్ లె బోజెక్ గారు మాట్లాడుతూ, "రష్మిక క్రాక్స్ ప్రామాణికత, విశ్వాసం వ్యక్తిగత వ్యక్తీకరణను సూచిస్తుంది. భారతదేశం అంతటా, ముఖ్యంగా యువ వినియోగదారుల్లో ఆమెకున్న ఫాలోయింగ్ అద్భుతమైనదనీ పేర్కొంది.

# శ్రీ కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ దేవాలయం..

**(సామాజిక తెలంగాణ )వరంగల్ జిల్లా ప్రతినిధి మే 01**





గురువారం రోజున శ్రీ కాశీ విశ్వేశ్వర సైత వీరాంజనేయ స్వామి దేవస్థానం రంగసాయిపేట హనుమాన్ వీధి నందు శ్రీరామనవమి మొదలుకొని ఆంజనేయ స్వామి జయంతి వరకు నిర్వహిస్తున్నటువంటి అన్నదాన కార్యక్రమంలో ఈరోజు వెలిదే నరసింహమూర్తివిమలాదేవిల పెళ్ళి రోజు కావటంతో హనుమాన్ స్వాములు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు వెలిదే భార్గవ్ శర్మ -భారతి పాల్గొని ప్రత్యేక పూజలు,స్వాములచే భజన కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో బోలు గొడ్డు సారయ్య, లక్కాకుల రాహుల్ ప్రశాంత్ బజ్జూరి గంగాధర్ శంకేసి కిషోర్ సంతోష్ సతీష్ మహేందర్ శ్రీకాంత్ ఆగయ్య ప్రకాష్ గణేష్ సురేష్ గోపి ప్రవీణ్ మధు ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు సామాజిక తెలంగాణ వరంగల్ జిల్లా ప్రతినిధి ఆరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**మందమర్రి మే 02 సామాజిక తెలంగాణ మంచిర్యాల జిల్లా (ప్రతినిధి:- S జెలంధర్ )**

మందమర్రి పాత బస్టాండ్ సెంటర్ లో దేశప్రధాని నరేంద్ర మోడీకి శుక్రవారం పాలాభిషేకం చేయడం జరిగినది. దేశంలో జన గణన, కుల గణన చేయుటకు నిర్ణయం తీసుకున్నందుకుగాను బిజెపి వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపెల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు డివి. దీక్షితులు, ఎస్సీ మోర్చామాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రొడ్డ మోహన్, రామ్ టెంకి దుర్గ రాజ్, కోలేటి శివ, కొంతం రాజు, ఎర్రోజు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పారిపెల్లి శ్రీనివాస్, ఓం ప్రకాష్, రామ్మూర్తి, మొగిలి అంజయ్య, రాజేంద్రప్రసాద్ నాయకులు చెలిమేటి చంద్రమౌళి, జువ్వాజి భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ.విఠల్ రెడ్డి.



**నిర్మల్ / కుబీర్ / మే 2 సామాజిక తెలంగాణ మంచిర్యాల జిల్లా( ప్రతినిధి S జెలంధర్ )**

శుక్రవారం రోజు మాజీ శాసనసభ్యులు నివాసంలో కుబీర్ మండలంలోని పార్టీ బి గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సుమారు ఒక లక్ష అరవై వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబం కు ఆపద సమయంలో అండగా నిలిచి నందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కి మరియు మన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి కి ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుబిర్ మండల మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, కుబీర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్,కుబీర్ మండల సర్పంచులు విజయ్, మైపాల్ రెడ్డి, దత్తురాం పటిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిలింద్, అరుణ్, సాయినాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నోడికే ఇందిరమ్మ ఇల్లు పేదోడికి మొండి చేయి.

**ఖమ్మం జిల్లా ధర్మ సమాజ పార్టీ నాయకులు శివన్ మహారాజ్ ఆవేదన.**





**ఖమ్మం మే 2 సామాజిక తెలంగాణ.**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి చిత్తశుద్ధి లోపించిందని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిర్ణయించిన వారికే స్పెషలాఫీసర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు వాతస్తు పలుకుతున్నారని పూరి గుడిసెల్లో నివసించే అసలైన నిరుపేదలను గుర్తించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఖమ్మం జిల్లా ధర్మసమాజ్ పార్టీ నాయకులు శివన్ మహారాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఇది ప్రజా పాలన కాదని ఖమ్మం జిల్లా కమ్మారెడ్డి కబంధహస్తాలలో చిక్కుకొని బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలు విద్యా వైద్యం భూమి ఇల్లు ఉపాధి లేక కడుపేదరికంలో బతుకుతున్నారని ఇకనైనా రాజకీయంతో సంబంధం లేకుండా అర్హత కలిగిన బీసీ ఎస్సీ ఎస్టీల నిరుపేదలను గుర్తించి వారికి ఎందరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తక్షణమే జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల సంబంధిత అధికారులు స్పందించి అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలకు న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. లేదంటే రాబోయే రోజుల్లో బీసీ ఎస్సీ ఎస్టీలంతా ఒక్కటై ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో రాజ్యాధికారం సాధిస్తామని 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు ధర్మ సమాజ్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

## కార్మికులు తన హక్కుల కోసం రక్తం చిందించి, పోరాడి సాధించిన రోజే ఈ మేడే : ఎన్ యాదగిరి.




**సంగారెడ్డి జిల్లా 1, మే ( సామాజికతెలంగాణ).**
టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జుల్కల్ గ్రామ దగ్గర గల క్లియర్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ను ఎగురవేసిన అధ్యక్షులు యాదగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులతో కలిసి ఇంత ఘనంగా జరుపుకోవడం కార్మికులకు సంతోషం కలిగించే విషయమని, ఈ సందర్భంగా కార్మికులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.
మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్.



**నల్లబెల్లి,మే02, సామాజిక తెలంగాణ :**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందిచలన్నారు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి ఉంటే నష్టపోయిన రైతులకు 60% వరకు నష్ట పరిహారం అందేది అని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రమంతటా అమలు చేసి రైతులకు న్యాయం చెయ్యాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి. మండల నాయకులు గుగులోతు తిరుపతి.ఈర్ల నాగరాజు.భూక్యా మైభూ. కడియాల విజయ్.కొండ్లె రమేష్. గుగులోతు రాందాన్.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారి ఆధ్వర్యంలో బ్యాంకు సేవాలపై అవగాహన సదస్సు



**సామాజిక తెలంగాణ మే 2 మంచిర్యాల జిల్లా (ప్రతినిధి S జెలంధర్ )**
జన్నారం, మండలంలోని చింతగూడ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం దండేపల్లి సిఎఫ్ ఎల్ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ దండేపల్లి కౌన్సిలర్ రవీందర్ మాట్లాడుతూ, బ్యాంక్ లోని ఖాతాలు రకాలు, ఆర్థిక ప్రణాళిక, బడ్జెట్ కేటాయింపులు, డిజిటల్ ఖాతాలు రకాలు, రుణాసౌకర్యాలతో కూడిన అదనపు ప్రయోజనాలు, బీమా పెన్షన్ ఉత్పత్తులు పీఎం ఎస్ బివై,పీఎంజెజెబివై, పిఎంఏపీవై భారతీయ రిజర్వ్ బ్యాంకు సూచించిన విధంగా వృద్ధులు, వికలాంగుల వినియోగదారులకు ఇంటి వద్దకే సౌకర్యాలు, మరణించిన ఖాతాదారుల నామిని యొక్క ప్రాముఖ్యతను, డాక్యుమెంట్ల సబ్మిషన్, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్, అలాగే ఏటీఎం ఉపయోగం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు, ఈ రోజుల్లో అన్ లైన్ లో జరుగుతున్న మోసాలు దానికి సంబంధించిన సైబర్ సెక్యూరిటీ నెంబర్ 1930 ప్రాముఖ్యతను ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సులో తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి సి.ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ వేల్పుల రవీందర్, గుడికందుల హరీష్, మేసు నూతన్ కుమార్, ఎఫ్ఎ కృష్ణ, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

# తులం బంగారం ఇచ్చేవరకు పోరాటం.

-ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



**మహేశ్వరం, మే 2, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తులం బంగారం ఇచ్చేవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని సరూర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో 209 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల భవిష్యత్తు కోసం మహిళ లను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎన్నికలలో అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క మహిళను కోటీశ్వరాలిగా చేసిందని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వం పై ఒత్తిడిని కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి రెడ్డి, కొండల్ రెడ్డి, ధర్పల్లి అశోక్, అంకిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ,సుశీల రెడ్డి, ఎల్లయ్య, ఇస్మాయిల్, రాజేష్ గౌడ్, గిరి గౌడ్, రిషి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి ఖబడ్దార్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

-ప్రవర్తన మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారు
-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి: మే 02, (సామాజిక తెలంగాణ)**
జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ , సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వ్యవసాయ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం సూర్యాపేట లో జరిగిన మీడియా సమావేశంలో వేణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని, జగదీష్ రెడ్డి సూర్యాపేటలో తిరగకుండా అడుగడుగునా నిరసనలు తెలియజేస్తామని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చరిత్ర తెలుసుకోకుండా జగదీష్ రెడ్డి అనుచితమైన వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. జగదీష్ రెడ్డి జీవితచరిత్ర అందరికి తెలుసని, హుజూర్ నగర్ లో డిపాజిట్ కోల్పోయి, సూర్యాపేట కు వచ్చి అదృష్టం బాగుండి, ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రిగా పనిచేసి వేల కోట్లు సంపాదించారని, గత ఎన్నికలలో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసి గెలిచారని అన్నారు. కెసిఆర్ లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడు సంవత్సరాలకే క్రుంగి పోయిందని, 32 కోట్లతో జగదీష్ రెడ్డి కట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎందుకూ పనికిరాకుండా పోయిందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సైన్యం లో పనిచేసి మిగ్ విమానాలు నడిపారని, రాష్ట్రపతి కి సెక్యూరిటీ ఆఫీసర్ గా పనిచేశారని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరు సార్లు ఎమ్మెల్యే గా, ఒకసారి ఎంపిగా, పిసిసి అధ్యక్షులు గా పనిచేశారని, అటువంటి నాయకుని మీద జగదీష్ రెడ్డి చులకన చేస్తూ మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిందని, 8066 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని ఆయన అన్నారు. సహకార సంఘాల ద్వారా 5049 కేంద్రాలు, ఐకెపి ల ద్వారా 2464 కేంద్రాలు, ఇతర కేంద్రాలు 553 ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారని, అందులో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, 35 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లు, 35 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు వడ్లు కొనుగోలు చేశామని, సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూ. బోనస్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. పేదలు కూడ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం తీసుకుని పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశం లో నాయకులు వీరన్ననాయక్, చింతమళ్ల రమేష్, ఖరీం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.





**కామేపల్లి మే 2 సామాజిక తెలంగాణ.**
ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం బృందం గురువారం రాత్రి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మిర్చి ధాన్యం కల్లాలను కామేపల్లి ముచ్చర్ల జాతి పల్లి బషీత్ నగర్ తదితర గ్రామాల్లో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ అనేక గ్రామాలలో మామిడి తోటల్లో కాయలరాలి వర్షానికి రాలిపోవడం జరిగింది. బొప్పాయి తోటలు పూర్తిగా విరిగి పడిపోయి రైతులకు నష్టం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది అని మిర్చి మొక్కజొన్న రైతులకు కూడా నష్టం వాటిని అన్నారు. ఒకపక్క సరియైన ధర లేక మిర్చి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరోవైపు అకాల వర్షాలు కురిసి కల్లాలలో ఉన్న మిర్చి తడిసిపోయింది అని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ వీరభద్రం రాములు అమరనేని కృష్ణ మాలపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపుకు విశేష స్పందన




**పాపన్నపేట, సామాజిక తెలంగాణ: మే - 02**
యంగ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపుకు విశేష స్పందన వచ్చిందని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు పాపన్నపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 15 రోజులపాటు నిర్వహించ నున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు ను శుక్రవారం మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులకు అన్ని రకాల ఆట పాటలతో పాటు సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే, యోగ, తదితర విషయాలు నేర్పించడం జరుగుతుందన్నారు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం, సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ భట్టు నాగరాజు మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ఇట్టి అవకాశాన్ని అర్హత గల ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు ఇట్టి క్యాంపుకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు యాదయ్య,అనిల్, రమేష్, సిఆర్పిలు, నవాజ్ రెడ్డి, మహేశ్వరి, రాజశేఖర్, సత్యనారాయణ రెడ్డి, సౌందర్య, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఎమ్మెల్యేను కలిసిన బీసీ సంఘం నాయకులు

**సామాజిక తెలంగాణ :మే 2**

ముంబయి నుండి నిర్మల్ మీదుగా ఖానాపూర్ వరకు ఉన్న జాతీయ రహదారినీ కడెం జన్నారం దండేపల్లి మీదుగా లక్షెట్టిపేట వరకు పొడగించాలనీ జన్నారం మీదుగా భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలనీ జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి త్వరగా మంజూరు చేయాలనీ

ఈరోజు జన్నారం మండల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గౌరవ అదిలాబాద్ ఎంపీ గెడం నగేష్ మరియు ఖానాపూర్ ఎంఎల్ఏ గౌరవనీయులు శ్రీ పటేల్ కలిసి జన్నారం మండలానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల మంజూరు కొరకు విన్నవించటం జరిగిందిముఖ్యంగా ముంబయి నుండి నిర్మల్ మీదుగా ఖానాపూర్ వరకు ఉన్న జాతీయ రహదారినీ కడెం జన్నారం దండేపల్లి మీదుగా లక్షెట్టిపేట వరకు పొడగించాలని గౌరవ ఎంపీ విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎంపీ మే 5 తేదీ రోజున ఇట్టి విషయాన్ని గౌరవ కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లి మంజూరు కొరకు కృషి చేస్తానని హామీ ఇవ్వటం



జరిగిందిఅలాగే లక్షెట్టిపేట్ నుండి జన్నారం మీదుగా నిర్మల్ అదిలాబాద్ రహదారుల గుండా వాహనాల రాకపోకలపై అటవీశాఖ ఆంక్షల వల్ల ఇక్కడి ప్రజలు ఉపాధి కోల్పోతున్నారని, భారీ వాహనాల రాకపోకలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని, జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి త్వరగా మంజూరు చేయాలని గౌరవ ఖానాపూర్ ఎంఎల్ఏ కి విన్నవించటం జరిగింది పై సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎంఎల్ఏ తెలుపటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జన్నారం అభివృద్ధి



కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్ కోడూరి చంద్రయ్య, బీసీ సంఘం అధ్యక్షులు గూడ అశోక్, పెరక సంఘం అధ్యక్షులు ఎంబడి సత్తన్న, ప్రముఖ మేనేని శ్రీనివాస్ రావు, ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు షబ్బీర్ పాషా, మైనారిటీ నాయకులు షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యాన్ని చాటుకున్న భీమ్ యువత



**సామాజిక తెలంగాణ న్యూస్ మే 2ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా////**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుమాల గ్రామానికి చెందిన నీరంక లత ( కొర్రి స్వప్న ) గారు గత కొన్ని రోజులుగా క్యాన్సర్ బారినపడి అనారోగ్యం తో బాధపడుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న భీమ్ యువత సభ్యులు శుక్రవారం రోజున వారి ఇంటికి వెళ్లి 12,000/- రూపాయల నగదు ని మరియు 50 కిలోల రైస్ బ్యాగ్ ను అందించి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో భీమ్ యువత సభ్యులు గడ్డం జితేందర్, లింగాల సందీప్, ఈసరి కిరణ్, మంగురపు నిఖిల్, గడ్డం వెంకటేష్, కొత్త అరుణ్, బురక రాజు, రేసు మనోజ్, ఈసరి ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# మండల నూతన విద్యాధికారిగా ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (2):**

మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల పదవీ విరమణ పొందడంతో నూతన మండల విద్యాశాఖాధికారి గా ఏదుల ఎంఈఓగా పని చేస్తున్న డి. ప్రభాకర్ ను డీఈఓ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు పదవి విరమణ పొందిన శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం అధికారిక ఉత్తర్వులతో ఎం.ఆర్.సి గోపాలపేట నందు నూతన ఎంఈ ఓ ప్రభాకర్ కు బాధ్యతలను అప్పగించారు ఈ సందర్భంగా మండల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలను తనిఖీ చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ మండల విద్యా ప్రమాణల పెరుగుదలకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్,చంద్రశేఖర్,గణేష్ కుమార్, ఎస్.శ్రీనివాసులు,బైరోజు చంద్రశేఖర్,శంకర్ గౌడ్ మరియు ఎం.ఆర్.సి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి నేత కొణిజర్ల వాసి తలారి రాములకు శ్రమశక్తి అవార్డు.



**కొనిజర్ల మే 2 సామాజిక తెలంగాణ.**




మే డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హైదరాబాదులో నిర్వహించిన వేడుక కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డును తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కార్యదర్శి అయిన ఖమ్మం జిల్లా కొనిజర్లకు చెందిన తలారి రాములు కు రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం దాన కిషోర్ ద్వారా తమశక్తి అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డుకు తలారి రాములు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువా మరో విష్ణువంతో తలారి రాములు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరు రమేష్, ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొనతం ఉమాశంకర్ మల్లుపల్లి మాజీ సర్పంచ్ రేపల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ మినహాయింపు కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ కలిసిన వాటర్ ప్లాంట్ ఓనర్స్

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డప్పు రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్,,,,,,



**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని కొత్తగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటి కమిషనర్ శ్రీహరి గారిని కలిసి నూతనంగా మున్సిపాలిటీలో కలిపిన చిట్కుల్ ,లడ్డారం, ఇస్లాపూర్ ,పాశమైలారం, గ్రామాల్లో ఉన్న వాటర్ ప్లాంట్ ఓనర్స్ కమిషనర్ గారిని కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన పై బజార్ రుసుం ప్రతి బండికి 150 రూపాయల నుండి ప్రతిరోజు ఏ గ్రామానికి వెళ్తే ఆ గ్రామంలో వసూలు చేయడం జరుగుతుంది ఇలా ప్రతిరోజు వసూలు చేస్తే ఏమేం ఎలా బతికేది అంటూ దీనిపై వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డప్పు రాజు మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ గారితో కలిసి వాటర్ ప్లాంట్ ఓనర్స్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆయన సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి తై బజార్ రుసుం మినహాయింపు కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే సంబంధిత అధికారులకు ప్రస్తుతం వసూలు చేయవద్దని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందినటువంటి వాటర్ ప్లాంట్ ఓనర్స్ ప్రభాకర్ రెడ్డి, ఆఫ్రోజ్, వీరేష్, బాలేష్ శ్రీనివాస్, అమర్, రమేష్ బాలు తదితరులు పాల్గొనడం జరిగింది

# వియత్నాంకు చేరిన బుద్ధుని పవిత్ర అవశేషాలు




**బషీర్ బాగ్, మే 02 (సామాజిక తెలంగాణ) :**

ఐక్యరాజ్యసమితి వేసక్ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజల దర్శనం, ఆరాధన కోసం బుద్ధుని పవిత్ర అవశేషాలు వియత్నాంకు చేరుకున్నాయి. మొదట ఉత్తరప్రదేశ్లోని సారనాథ్ ని ఒక విహారంలో ప్రతిష్టించబడిన ఈ అవశేషాలను గురువారం ప్రత్యేక భారత వైమానిక దళ విమానంలో వియత్నాంకు తరలించారు. ఈ ప్రదర్శన మే 2 నుండి మే 21, 2025 వరకు జరుగుతుంది. అవశేషాలను వెంబడించిన భారత ప్రతినిధి బృందానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు మరియు మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరెన్ రిజిజు నాయకత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, అనేక మంది అధికారులు ఉన్నారు. చేరుకున్న తర్వాత, ప్రతినిధి బృందం, పవిత్ర అవశేషాలకు గొప్ప గౌరవప్రదమైన స్వాగతం లభించింది.మంత్రి రిజిజు సోషల్ మీడియాలో తన ఆలోచనలను పంచుకుంటూ, "బుద్ధుని పవిత్ర అవశేషాలను వియత్నాంకు తీసుకువెళుతున్న ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించడం వినయంగా ఉందన్నారు. ఇది ఆత్మను తాకే అనుభవం" అని పేర్కొన్నారు. "శాంతి, కరుణ, సామరస్యంతో కూడిన ఈ పవిత్ర ప్రయాణంలో సన్యాసులు, కందుల దుర్గేష్ అధికారులు చేరారని అని ఆయన అన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఇందోజు రమేష్





**కల్లూరు (మే 2), సామాజిక తెలంగాణ.**

కల్లూరు మండల నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం కల్లూరు పట్టణంలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశం లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కల్లూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇందోజు రమేష్, సెక్రటరీ కిన్నెర ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీనీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సేవా దృకృథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల. అచ్యుతరావు, గులివెందుల. అప్పలనాయుడు, గుర్రం చిన్న శీను ,అనుమోలు. వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, అనుమోలు మురళి, అనుమోలు శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొప్పరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం లో ఘనంగాశ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకర చార్యుల జయంతి

**(సామాజిక తెలంగాణ) మే 2**



జన్నారం మండలంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా అఖిలభారత విశ్వకర్మ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేష్ కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ కోశాధికారి ముమ్మడి రమేష్ నవీన్ వెంకటేశ్ సతీష్ నాగరాజు రాము శ్రీధర్ హరీష్ శ్రీను అంజి మన్మధ చారి తదితరులు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వం కుల గణనకు పచ్చజెండా ఊపడం హర్షణీయం: ఆఫ్ కన్వీనర్ డా. సుధాకర్

**బషీర్ బాగ్, మే 02 (సామాజిక తెలంగాణ) :**



వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జనాభా గణనలో కుల గణనకు మోడీ ప్రభుత్వం పచ్చజెండా ఊపడం హర్షణీయం అని, పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు మాదిరి ఇది కూడా కుల గణన చేసి బుట్ట దాఖలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ప్రతిపక్షాల నిరంతర ఒత్తిడి కారణంగా జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కుల గణనతో వెనుకబడిన వర్గాలను గుర్తించడం, సామాజిక అసమానతలను పరిష్కరించడానికి, అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి లక్ష్య విధానాలను అమలు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందు, కుల గణనను ప్రతిపక్ష పార్టీల "అర్బన్ నక్సల్" ఆలోచనకు సంకేతంగా పేర్కొన్నా ప్రధాని మోదీ కుల ఆధారిత జనాభా గణనకు ఆమోదం తెలపడం దేశ ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపారు. జనాభా గణనలో కుల గణన జరిపి వెంటనే అమలు అమలు చేయకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు లాగా బుట్టదాఖలు చేస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ ఒక ప్రకటనలో అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధం

టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై.నరోత్తం..



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 2**

ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి సుమారు 3500 వరకు మంజూరి అయినవి ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంతకు ముందు ప్రభుత్వం నుండి లబ్ధిపొందిన వారు కాకుండా, ఇల్లు లేని వారికి,స్వంత ప్లాటు ఉండి ఇల్లు కట్టే స్థోమత లేని వారికి, దివ్యాంగులకు,ఒంటరి మహిళలకు,వితంతువులకు,అనాదలకు,పాకిపని వారికి, మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాల్సి ఉంది కానీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగిన తీరును పరిశీలిస్తే నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లు ఉన్న వారికి,ఇంతకు ముందు లబ్ధిపొందిన వారికి కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చేది కేవలం 5 లక్షలు మాత్రమే దానికి అధికారులు వారు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టాలని నిర్బంధం చేస్తున్నారు వారు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టితే 2రేట్లు అధిక వ్యయం అయ్యే అవకాశం ఉంది మిగతా డబ్బులు వారు ఎక్కడి నుండి తేవాలి వారు ముందే బీదవారు ఇల్లు కట్టలేని పస్థితిలో ఉన్నప్పుడు ఈ అధిక వ్యయం ఎక్కడినుండి తేవాలి అదనపు భారం కొరకు తప్పని సరి అప్పులు చేయాల్సిన పరిస్థితి అంటే ఇండ్లు పొందిన వారు అప్పుల పాలు కావల్సిందేన కాబట్టి ప్రభుత్వం,అధికారులు కేవలం నాయకులు చెప్పిన వారికి కాకుండా నిబంధనల ప్రకారం అర్హులైన వారికి మాత్రమే కేటాయించాలని, మరియు ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు సరిపడే విధంగా ఇంటి ప్లాన్ కుదించాలని,ఆపై ఇల్లు కట్టు కుంటే లబ్ధిదారుల ఇష్టానికి వదలాలని డిమాండ్.ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్శింలు,యస్.గోపాల్,పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 2**

రాహుల్ గాంధీ సూచనలతో దేశంలోనే తొలిసారి కులగణన చేయించిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలిచిన శుభ సందర్భంగా పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి శుక్రవారం రోజున యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని డా??బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు పాలాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ & ఝరాసంఘం మండలాల అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, రాఘవేందర్ ముదిరాజ్,NSUI అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,రాజేంద్ర,రాహుల్ స్వామి మరియు సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మల్లికార్జున్, జహీర్ అరబ్బీ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమా రెడ్డిని పరామర్శించిన నర్సింగ రావ్.



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి తండ్రి భూమారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఇబ్రహీంపట్నం లోని వారి స్వగృహంలో శ్రీకాంత్ రెడ్డి తండ్రి ని పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, మెట్ పల్లి మండల్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ బోరిగ0 రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్,కాంగ్రెస్ పార్టీ కాసిరెడ్డి భాస్కర్ రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి, బండి రాజేష్ ,గడ్డం శంకర్ రెడ్డి, వేల్మల శ్రీనివాస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కళాభారతిపై కేసిఆర్ పేరును తొలగించడంపై భగ్గుమన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

-కాంగ్రెస్ ప్రభుత్వ,పాలకులపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ ప్రతినిధి// మే 2:(సామాజిక తెలంగాణ):-**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రం పట్టణం నడిబొడ్డున 10 కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కళాభారతిని నిర్మించారు. ఈ కేసిఆర్ కళాభారతిని మిర్యాలగూడ నియోజకవర్గ కవులను కళాకారులు, రచయితలు, సాంస్కృతిక పరులకు అంకితం చేస్తూ. వారి కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సెంట్రల్ ఏ/సి తో నిర్మించి ఇచ్చారు. ఇట్టి కెసిఆర్ కళాభారతి పేరులో కేసీఆర్ పేరును స్థానిక పాలకుల సూచనతో మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగింది. ఈ విషయంపై భగ్గ బిఆర్ఎస్ శ్రేణులు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో అదే కెసిఆర్ కళాభారతి వద్ద బైఠాయించి భారీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ కళాభారతి ని మన బారాస పాలన వచ్చే వరకు కనీసం 30 శాతం పనులు చేపట్టకుండా నిర్మించి అరకొర పనులు కూడా శిథిలావస్థకు వస్తే నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుంచి దీనిపై దృష్టి పెట్టి పలుమార్లు కెసిఆర్ ని, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి మన ప్రాంత కళాకారుల పరిస్థితిని వివరించి పూర్తిగా నిర్మాణం చేపట్టి 2023 అక్టోబర్ '2న కేటీఆర్ మరియు అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి చె ప్రారంబించారు. కాగా ప్రభుత్వం మారినక ప్రస్తుత పాలకులు చేయవలసిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా కూల్చుడు, పేర్లు మార్పు పై ఆలోచిస్తున్నారు. నేను పదేళ్ళు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏనాడైన ఎటువంటి చర్యలకు పాల్పడలేదని, ప్రజలకు ఏం కావాలో అది చేసే వారే నాయకులు తప్ప ఇబ్బంది పెట్టె వారు కాదని తెలుసుకోవాలని సూచించారు. దాదాపు 973 కోట్ల రూపాయలు నా హయాంలో మంజూరు చేసి టెండర్లు పిలిచి ఉన్నవి, వాటిని పూర్తి చేస్తే చాలని, ఇంకా మిర్యాలగూడ కు ఏం వద్దని హితవు పలికారు. వాటిని సంపూర్ణంగా వాడుకోకుండా అన్నీ నిధులు క్యాన్సిల్ చేసుకుంటూ పోతే పక్క నియోజకవర్గం వారు తీసుకెళ్తుంటే చూస్తూ ఉండడం తప్ప వీళ్ళు ఏమి చేయలేక పోతున్నారని ప్రస్తుత పాలకులను ఉద్దేశించి చెప్పారు. ఆనాడు కెసిఆర్ యాదాద్రి థర్మల్ ప్లాంటు లో 573 మందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే కాకుండా ఒక వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ రూపంలోనో మరేతర మార్గం ద్వారా ఉద్యోగం కల్పిస్తామని చెప్పారని, కానీ ఈ పాలకులు హడావిడిగా 116 మందికి ఉద్యోగాలు ఇప్పించి మిగతా వారిని వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అంశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సబ్ కలెక్టర్ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయాల నందు మెమోరాండం ఇచ్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మరలా యధావిధిగా పేరు అమర్చాలని కోరారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎండి. మోషీన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ధనావత్ బాలాజీ నాయక్, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎండి. మాక్దూమ్ పాషా, అంగోతు హాతీరాం నాయక్, ఎండి. ఇలియాస్ ఖాన్, చిర్ర మల్లయ్య యాదవ్, రాములు గౌడ్, కుర్రా చైతన్య, మహిళా విభాగం నాయకురాళు ృ పెండ్యాల పద్మ, షెహనాజ్ బేగం, కొదటి రమా, ధనమ్మ, ఉమా, ఎండి. షోయబ్, ఒగ్గు జానయ్య, బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి





-హాజరైనా ఎంపీ, ఎమ్మెల్యే, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే.

**సత్తుపల్లి (మే 2), సామాజిక తెలంగాణ.**

సత్తుపల్లి పట్టణం - సిద్దారం రోడ్డు- ఎమ్మార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి టౌన్,సత్తుపల్లి మండలం లోని కళ్యాణ లక్ష్మి చెక్కులు 79 మరియు షాదీ ముబారక్ చెక్కులు 13 మొత్తం 92 చెక్కులు గాను ? 9210672/- రూపాయలు విలువ గల చెక్కులు మరియు వేంసూరు మండలంలోని కల్యాణలక్ష్మి చెక్కులు 40 మరియు షాదీ ముబారక్ 02 చెక్కులు గాను మొత్తం-? 4204872/- రూపాయిలు విలువ గల చెక్కులు మరియు ఐదు మండలాల సీఎంఆర్ఎఫ్ చెక్కులు సుమారు-? 3845000/- రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు.. అర్హత గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని ఎమ్మెల్యే తెలిపారు... మరెన్నో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళిక లు రూపొందిస్తుంది సర్వే లు పూర్తి కాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు, 2 లక్షలు రుణమాఫీ, సన్న రకం ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం... పేద ప్రజల ప్రభుత్వం... ఆరోగ్య శ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసరం అయినా వైద్యం అందుతుంది అని తెలిపారు. 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు మరియు ఉచిత బస్సు ప్రయాణం పథకం తో మహిళల్లో ఆనందం గా వున్నారు ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గాప్రసాద్, సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాథ్, ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు అబ్ధిదారులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ఆర్యవైశ్య ఆణిముత్యం జిల్లా ప్రథమ స్థానంలో ప్రభంజనం

**సూర్యాపేట ప్రతినిధి: మే 02, (సామాజిక తెలంగాణ)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ స్కూల్లో చదివిన ఆర్యవైశ్య ఆణిముత్యం కందగట్ల శ్రేష్ట ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి జెల్ల పద్మలు బొకేతో సన్మానించి అభినందనలు తెలిపారు. వీరి తల్లిదండ్రులు కందగట్ల నరసింహారావు ఉపాధ్యాయ వృత్తి, తల్లి కృష్ణవేణి గృహిణిగా ఉన్నారు. అత్యధిక మార్పులు సాధించిన సందర్భంగా సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు,పొలిటికల్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మి కాంత్ ఉపాధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఈగ దయాకర్ గోపారపు రాజు, కొత్త మల్లికార్జున్ ,రాచకొండ శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# ధాన్యం కొనుగోలులో అన్యాయం మిల్లర్ల కోసమేనా ప్రభుత్వం ?

**-రైతుల కన్నీటి పర్యావసరంగా 5 కేజీల తరుగు పై సిపిఎం నేతల నిరసన.**



**కొనిజర్ల మే 2 సామాజిక తెలంగాణ.**
పనిగర్ల మండలంలోని లక్ష్మీపురం వద్ద కొనుగోలు కేంద్రంలో రైతులు గత 20 రోజులుగా ధాన్యాన్ని అమ్మేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూకే వీరభద్రం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సమస్త వెంటనే ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు రవాణా చేసేందుకు తగిన సంఖ్యలో లారీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సుంకర సుధాకర్ స్థానిక సిపిఎం గ్రామ శాఖ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్వింటాకు 5 కేజీల తరుగు విధించడానికి రైతులు తీవ్రంగా నిరసించారు. అలాగే గని సంచులు సమయానికి అందకపోవడం ఖాతా వేసిన ధాన్యాన్ని రైతులతో స్వయంగా మిల్లర్లకు పంపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆకస్మిక వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ సమస్యలపై తక్షణమే స్పందించిన భూక్య వీరభద్రం మండల తాసిల్దార్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు. రైతుల సమస్యలను ఐకెపి అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. జిల్లా అధికారుల వెంటనే స్పందించి ఐదు కేజీల అదనపు తరుగు విధానాన్ని నిలిపివేయాలని కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చింతపల్లి ప్రసాద్ భానోత్ హరి సింగ్, లక్ష్మీపురం గ్రామ కార్యదర్శి కావూరి సత్యనారాయణ, గ్రామ నాయకులు జట్ల రవికుమార్ ధరావత్ నందియా నాయక్ ధరావత్ నరసింహారావు, కొచ్చర్ల బిక్షం రైతులు గోంగూర కనకయ్య లక్ష్మీనాచారి బుజ్జి శివ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం బీభత్సం బంచరాయితండలో పలు ఇండ్ల ధ్వంసం.





**-పరిశీలించిన బంచరాయితండ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్.**





**మహబూబాబాద్ జిల్లా కురవి మే 2 (సామాజిక తెలంగాణ):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో గురువారం వర్షం ఆకస్మికంగా కురిసింది. మామూలు వర్షం అనుకునేలోపే భారీ వాన తాకిడి గ్రామాన్ని కుదేలు చేసింది. పలు గుడిసెలు కూలిపోయాయి. మట్టితో నిర్మించిన ఇంటిళ్లు, పాక్షికంగా కూలిపోయి, కుటుంబాలు బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇళ్ల ధ్వంసంతో ప్రజలు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.

**- మేకపిల్లల మృతి-వర్షపు ధాటికి పశుసంపద నష్టం.**

అకాల వర్షం వల్ల బంచరాయితండ గ్రామంలో మేకపిల్లలు మృతి చెందిన సంఘటన స్థానికులను కలచివేసింది. తాకట్టు పెట్టిన డబ్బులతో కొనుగోలు చేసిన మేకలు మృతి చెందడం వల్ల పేద కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని చవిచూశాయి. "వాళ్ళు మా కుటుంబ సభ్యుల్లా నమ్ముకున్న జీవనాధారం పోయింది" అని ఓ రైతు కన్నీటి గాథను వ్యక్తం చేశాడు.

**-గ్రామాన్ని సందర్శించిన లూనావత్ విజయ్ నాయక్ - బాధితులకు భరోసా.**

గ్రామస్థితిని స్వయంగా పరిశీలించేందుకు బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ వచ్చారు. పాడైన ఇండ్లు, మృతి చెందిన పశువులు, వరద నీటితో నిండిన రహదారులను పరిశీలించారు. "ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటా. నష్టపోయిన కుటుంబాలకు వెంటనే సహాయం అందించాలని కోరతాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**-సహాయం కోసం ఎదురుచూపులు - గ్రామస్తుల ఆక్రోశం.**

అకాల వర్షానికి నష్టపోయిన గ్రామస్తులు ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి అధికారుల పరామర్శ జరగకపోవడం వల్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇళ్లూ లేవు, ఆహారం లేదు. పిల్లల్ని ఎక్కడ ఉంచాలో తెలియడం లేదు" అని ఓ మహిళ వాపోయారు. తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**- ప్రభుత్వం స్పందించాలి-నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.**

బంచరాయితండలో చోటుచేసుకున్న నష్టం నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇండ్లను మరమ్మతు చేసేందుకు, పశుసంపద నష్టానికి పరిహారం ఇవ్వాలని వారు కోరుతున్నారు. స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు కలిసి గ్రామస్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

# శుభకార్య వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు

**సూర్యాపేట: మే 02, (సామాజిక తెలంగాణ)**
సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు , వ్యాపారవేత్త బోనగిరి విజయ్ కుమార్ ప్రథమ కుమారుడి ఎంగేజ్మెంట్ కొండమల్లే పల్లి మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. ఈ వేడుకల్లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొని కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారు రాజా, మా శెట్టి అనంత రాములు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, గోపారపు రాజు, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాశరావు, బచ్చు పురుషోత్తం సహాయ కార్యదర్శి పేరాల అశోక్, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యక్షగాన ప్రదర్శన..

**(సామాజిక తెలంగాణ)వికారాబాద్,మే 02 :**
అడుగంటి పోతున్న జానపద కళలను వెలికి తీసి సజీవంగా నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా నవాబ్ పేట్ మండలము అక్నాపూర్ గ్రామంలోని కళాకారులు గత నెలరోజుల నుంచి దక్షయజ్ఞం అనే యక్షగానాన్ని సాధన చేసి ఈ నెల 5,7 తేదీలలో ప్రదర్శించబోతున్నారు.గజాసురుడు ఇంద్రునిపై దండెత్తి ఓడించి స్వర్గాధిపత్యం వహించిన తర్వాత ఇంద్రుడు గత్యంతరం లేక బ్రహ్మ విష్ణువులను సంప్రదిస్తాడు వారు గజాసురుని సంహరించేవాడు ఆ పరమశివుడు ఒక్కడే అని ముగ్గురు కలిసి శివుడి దగ్గరికి కైలాసం వెళ్లి విషయం వివరిస్తారు.శివుడు గజాసురుని సంహరించడం తదుపరి దక్షుడు యజ్ఞం చేయడం యజ్ఞానికి శివున్ని ఆహ్వానించడం కోసం కైలాసం వెళ్లి పిలవడం అదే సమయంలో శివుడు ప్రమథ గణంబులచేత కొలువుతీరి ఉండడం దక్షునకు స్వాగతం పలకడానికి శివునికి కుదరక పోవడం చేత ఆగ్రహించిన దక్షుడు నిరీశ్వర యాగానికి సిద్ధపడతాడు.ఇది తెలిసిన పార్వతి శివుడు వద్దని చెప్పినా వినకుండా దక్షుడి యజ్ఞానికి వెళుతుంది.ఆ యజ్ఞంలో దక్షుడు పార్వతిని అవమానించడం ఆమె అవమానాన్ని తట్టుకోలేక అగ్నిలో దూకి చనిపోవడం ఇది తెలిసిన శివుడు వీరభద్రుడిని సృష్టించి దక్షుణ్ణి సంహరించడానికి పంపించడం ఇతివృత్తంగా యక్షగానం కథ కొనసాగుతుంది.ఇలాంటి యక్షగానాలకు ప్రజలు ఎప్పుడు బ్రహ్మరథం పడతారని ఆదరిస్తారని కళాకారులు సంతోషంతో విషయాన్ని వెలిబుచ్చడం జరిగింది..

# పులి కృష్ణ అర్జునరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రఘురామరెడ్డి.



**వైరా మే 2 సామాజిక తెలంగాణ.**
వైరా ప్రజాపక్షం రిపోర్టర్ పులి కృష్ణార్జునరావ్ తండ్రి పులి కనక దుర్గయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఖమ్మం ఆసుపత్రిలో మరణించుగా విషయం తెలుసుకొని నేడు ఖమ్మం జిల్లా ఎంపీ రఘురామరెడ్డి వారి స్వగ్రామమైన వెంకటగిరి రామచంద్రాపురం గ్రామానికి వెళ్లి పులి కనక దుర్గయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 3.**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో దాసరి మల్లయ్య మృతిచెందినారు. ఇట్టి విషయము తెలుసుకొని మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయంను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార కృష్ణ, రాజరత్నం, జిట కృష్ణ,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి

**-కొనసాగుతున్న రుద్ర యజ్ఞం**





**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 2**
ఝరాసంగం / జహీరాబాద్: జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ క్షేత్రంలో శుక్రవారం వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఆదిశంకరాచార్యుల వారి జయంతోత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేద పాఠశాల విద్యార్థులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహామండలేశ్వర్, దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్, రాష్ట్ర సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్, హాజరై విద్యార్థులకు శంకరాచార్యుల బోధనలు, ఆయన చేసిన కార్యక్రమాల వివరాలను విద్యార్థులకు, భక్తులకు తెలియజేశారు. అంతకుముందు లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న రుద్రమహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని గిరి మాత, అన్నపూర్ణ మాత, అర్చకులు శ్రీపాద స్వామి, కోటా శ్రీనివాస్, అనిత, పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సంట్ సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### అయొక్క ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ప్రతినిధి// మే 2:(సామాజిక తెలంగాణ)'-** మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్లో సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతి కార్యక్రమం మ్యూజికల్ నైట్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లే ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కావాల్సిన స్టేజి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న గౌరవ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, వార్డ్ ఇన్చార్జులు గోదాల జానకి రామ్ రెడ్డి, మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షుడు సికిందర్ భాష , టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## ఐజ గురుకుల పాఠశాల కొరకు పట్టువదని ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు జిల్లా కలెక్టర్ గారికి కలెక్టర్ గారికి వినతి



**సామాజిక తెలంగాణ పత్రిక మే 02**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలానికి సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలర పాఠశాల మంజూర్ అయింది. కొన్ని రోజులు ఐజ హైస్కూల్ నందు నడిపారు. అక్కడ మిగతా దేస్ కాలర్ కు ఇబ్బంది కావడం వల్ల ప్రైవేట్ బిల్డింగ్ లోకి మార్చుకుందామని అనుకునే లోపే కొన్ని ఇబ్బందుల వల్ల గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి గ్రామానికి మార్చారు.ఐజ మండలానికి దక్కాల్సిన గురుకుల పాఠశాల ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వల్ల ఇక్కడ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు ఎర్రవల్లి నుండి ఐజ మండలానికి కేంద్రానికి మార్చమని గతంలో మీకు చాలాసార్లు విన్నవించాం నాగర్ కర్నూల్ ఎంపీ శ్రీ మల్లు రవి గారికి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గౌరవనీయులు సంపత్ కుమార్ కి కూడా ఐజకు మార్చమని తెలిపాం.

ఐజ లో ఉన్న ప్రైవేట్ బిల్డింగ్ యాజమాన్యం కూడా అంగీకరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెంటు మాట్లాడి ఐజకు గురుకుల పాఠశాలను వెంటనే మార్చుదామని

## పదవ తరగతి ఫలితాల్లో ఎస్ ఆర్ నగర్ శాఖ నారాయణ ఉన్నత పాఠశాల విజయ దుందుభి



**మే 2 ఎస్ ఆర్ నగర్ సామాజిక తెలంగాణ**

పదవ తరగతి ఫలితాలలో ఎస్ ఆర్ నగర్ శాఖ నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 100% ఉత్తీర్ణత సాధించారు గరిష్ట మార్కులు 586/600 మంచి ఉత్తీర్ణత సాధించి మిగతా పాఠశాలకు దీటుగా నిలిచింది A1 గ్రేడ్ 43 మంది విద్యార్థులు A2 గ్రేడ్ 75 మంది విద్యార్థులు B1 6 మంది విద్యార్థులు మొత్తం 124 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 550 గాను 33 మంది విద్యార్థులు 500 పైకి గాను 77 మంది విద్యార్థులు విజయ దుందుభి మోగించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేహరున్నిస్స ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పిలిచి వారితో కేక్ కట్ చేయించి వారికి పూల బొకేలను అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును గుర్తిస్తూ ఎజిఎం ప్రశంసల జల్లులు కురిపించారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఏజీఎం కి ప్రిన్సిపల్స్ కి పాఠశాల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి ,ఆర్ఐ మాధవరెడ్డి, అకాడమిక్ డీన్ శ్రీకాంత్, పదవ తరగతి ఇన్చార్జ్ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు వారి యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# కుల గణన రాహుల్ గాంధీ ఆలోచన యుం డి . అంజాద్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానం దేశానికి దిక్సూచి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

**సూర్యాపేట ప్రతినిధి: మే 02, (సామాజిక తెలంగాణ)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి దిక్సూచి గా నిలిచిందని, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో కులగణన పై ప్రకటన చేసిన తరువాతనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులగణన పై నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు కులగణన పై కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి అనుకూలంగా కేంద్రం స్పందించిన సందర్భంగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి నాయకులు , పార్లమెంటు లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని హామి ఇచ్చారని, ఆ హామి మేరకు తెలంగాణ రాష్ట్రములో బిసి కులగణన చేసి 42% రిజర్వేషన్ లపై అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కరీముల్లా బేగ్, మాజీ కౌన్సిలర్లు పోలగాని బాలు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, చిరివేళ్ళ శబరి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చందా దాసు, బైరు శ్రీనివాస్, సాజిద్, పందిరి మల్లేశ్ , ఊట్కూరి దివ్య , గద్దల శిరీష, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**-పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 చెల్లించాలి.**

**-తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.**

**-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**నర్సంపేట,మే02, సామాజిక తెలంగాణ :**

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ నిన్న గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి గాలి బీభత్సానికి కోతకు వచ్చిన వరి ఇతర పంటలు నేలమట్టం కావడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది పంట కోత సమయంలో జరిగిన నష్టం రైతును మానసికంగా కృంగదీసింది ఇంత జరిగినా



పంట నష్టపరిహారం పై ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించక పోవడం బాధాకరమన్నారు కొన్నిచోట్ల కోతలు పూర్తి చేసుకుని అమ్మకానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్న రైతుల ధాన్యం వర్షానికి తడవడం జరిగింది తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000 చెల్లించాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఖానాపురం మండలంలో గత పది రోజుల క్రితం కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో నేను పరిశీలించి అధికారులకు విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేదు రైతులను పట్టించుకునే స్థితిలో గెలిచిన ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని లేరు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులు రోడ్ల పైన ధర్నాలు చేసిన చలనం లేదు పోలీసులచేత అరెస్టు చేయించారు తప్ప రైతులకు మాత్రం భరోసా ఇవ్వలేకపోయారు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరిశీలించి రైతులకు అండగా నిలబడి భరోసా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా వారు తెలిపారు.

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరిజిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మే 3**

రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని



అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలి

### ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం గ్రామీణ న్యూస్, మే 3**

రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలని ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లో జాక్ వైస్ చైర్మన్ చేపూరి నరసింహ అధ్యక్షతన చౌటుప్పల్ డివిజన్ మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేంజర్ల రాజేష్ మాట్లాడుతూ మాలలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మాల మాల చరిత్ర గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మాలలకు న్యాయం జరగాలంటే ఉద్యమాలే శరణమని పేర్కొన్నారు. ప్రతి మాలవ్యక్తి అంబేద్కర్ చరిత్ర చదువుకోవాలని కోరారు. ఎంపైరికల్ డేటా ప్రకారం వర్గీకరణ జరగలేదని, రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు.





దక్షణాది రాష్ట్రాలపై బిజెపి కన్ను పడిందని అందుకే మందకృష్ణ పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావాలని చూస్తుందని ఆరోపించారు. మాల ప్రజాప్రతినిధులు వర్గీకరణ జరిగిన స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ఉద్యమాలతోనే మాలలు హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ చైర్మన్ చెరుకు రామచంద్రం. మాల స్టూడెంట్ యూనియన్



మంచాల లింగస్వామి, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కుసంగుల రాజు, నాయకులు కొంగరి నరసింహ, దొంత సత్యం, ఈద శంకరయ్య, మహేశ్వరం కృష్ణయ్య, బొంతల ఓం ప్రకాష్, సంఘం నరసింహ, జువ్వి నరసింహ ఎన్న మల్ల నాగరాజు , పెరుమళ్ళ రవి, రాపోలు పవన్, కట్ట గాలిబ్, మంచాల నరసింహ, తగరం వెంకటేశం, వల్లమళ్ళ భాస్కర్, సోదరి రమేష్, దొడ్డి గణేష్, కట్ట రత్నయ్య, జువ్వి రఘుపతి, జూవి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**సామాజిక తెలంగాణ న్యూస్ మే 2 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్.**

ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇళ్లు నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. చిన్నారులు, వయోవృద్దులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా,టోపితో కవరు చేయాలని సూచించారు. మంచినీళ్లు అధికంగా తీసుకోవాలని తీసుకోవాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తువులను ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో దూర ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి ఉపశమనం ఉంటుందని అన్నారు. ఎండలు వల్ల చర్మం పై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**-సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక.**

**-20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి.**



**ఖమ్మం మే 2 సామాజిక తెలంగాణ.**

ఒక సంస్థ వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే ఏం వర్క్ చాలా ముఖ్యమైనదని, ఒకరి వల్ల ఏది సాధ్యం కాదని టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలోని ఎనిమిది కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ తెలంగాణ రాష్ట్రంలో ఐదు చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో ఆరవ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్లను ఎంపిక చేయాలని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డిఓకు సూచించారు. వైద్య కళాశాల సమీకృత గురుకులం తో పాటు ఖమ్మం కు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి మంజూరు చేస్తామని అన్నారు. ఒక సంస్థ వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని ఒకరి వల్ల ఏది సాధ్యం కాదని క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. పాలనపరంగా అధికారులు ప్రజాప్రతినిధులు గ్రంథంగా పనిచేస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన వస్తువులు కల్పించవచ్చు అని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. 1979- 80 రోజుల్లో 400 మీటర్ల పరుగు పందెంలో తాను పాల్గొన్నారని ఎంపీ గుర్తు చేశారు. గతంలో మన దగ్గర సింథటిక్ ట్రాక్ ఉండేది కాదని బొగ్గుతో తయారుచేసిన ట్రాక్ పై అభ్యాసం చేసేవారమని అన్నారు. సింథటిక్ ట్యాగ్ పై పరుపు కోసం మంచి శిక్షణ అవసరం అవుతుందని ఎంపీ అధికారులకు సూచించారు. హాకీ క్రీడా కోసం ట్యాంక్ ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిజామీర్ ఖాన్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని నేడు అదే స్టేడియంలో మంత్రి వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు సౌకర్యాలు లేవని అన్నారు. క్రీడాకారులు పట్ల ప్రత్యేకమైన పేరుతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని స్వీయ నియంత్రణ టీం స్పిరిట్ ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగటం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితోపాటు వారి మానసిక ఉల్లాసం శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషకరంగా ఉందని తెలిపారు.

# వైభావంగా శ్రీ విద్యా సరస్వతి దేవత ఆలయ వార్షికోత్సవం.





**సామాజిక తెలంగాణ న్యూస్ సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని సరస్వతి నగర్ లో గల శ్రీ విద్యా సరస్వతి దేవత ఆలయ వార్షికోత్సవం వైభావంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మ వారికీ కుంభాభిషేకం, ప్రత్యేక పుష్పలంకరణ,వస్త్ర అలంకరణ చేసిన అమ్మ వారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా అర్చకులు గజవాడ శేషాచారి, మీనానాథ్ శర్మ ఆర్చక బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ హెూమం, మహహారతి నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కమిటీ సభ్యులు కోడిదే లింగమ్మ యాదగిరి దంపతుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ భక్త బృందం శ్రీధర్ మహేంద్ర,రాజు,వినయ్,విట్టల్, శ్రీశైలం, కుమార్, రవి, సందీప్, మహేష్,కుమార్,సుమన్, మల్లేష్,ప్రమోద్,పవన్, హన్మంత్ పవన్, సంతోషి,శ్రీనిత, స్రవంతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఐడియాని మోదీ సర్కారు కాపీ కొట్టి అమలు చేస్తుంది: కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సామాజిక తెలంగాణ న్యూస్ సంగారెడ్డి:**

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గాంధీ భవన్ లో నిర్వహించిన విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కులగణన చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశమంతా ఒక్కతాటిపైకి తెచ్చారని, ఇదే ఐడియాని మోదీ సర్కారు కాపీ కొట్టి అమలు చేస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు. కాగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో కంటే ముందే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి కులగణన నిర్వహించి జాక్ పాట్ కొట్టారని, కులగణన అసాధ్యం కానీ పని అన్నటువంటి బీజేపీ ప్రభుత్వంతోనే కులగణన చేసేటట్టు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

# చిన్న మునగాల ఆణిముత్యం జమలయ్యకు డాక్టరేట్.

**ఎంపికపై అభినందనలు వెల్లువ.**



**కొణిజర్ల మే 2 సామాజిక తెలంగాణ.**

ఖమ్మం జిల్లా వైరా నియోజవర్గం కొనిజర్ల మండల పరిధిలోని చిన్న మునగాల గ్రామవాసి వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆణిముత్యం సాతుపాటి జమలయ్య స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. గైడ్ ప్రొఫెసర్ కే మంజుల వాణి ఆధ్వర్యంలో డీప్ లెర్నింగ్ మోడల్ ఫర్ క్రాఫ్ట్ ఐడెంటిఫికేషన్ ఫర్ హైపర్ డేటా ద్వారా పంటలు గుర్తింపు పరిశోధనలకు గాను డాక్టరేట్కు జమలయ్య ఎంపికయ్యారు. జమలయ తల్లిదండ్రులు వెంకయ్య స్వరాజ్యం లు వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. వారి కష్టపడి చదివి ఉన్నతంగా తీర్చిదిద్దారు. జమలయ్య ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు చిన్న మునగాల యుపిఎస్ లో 8వ తరగతి పెద్ద మునగాల జిల్లా పరిషత్ లో 9 10 తరగతిలో వైరాలోని మధు విద్యాలయం, ఇంటర్ మధు జూనియర్ కళాశాలలో ఇంజనీరింగ్ వజీర్ సుల్తాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో విద్యను అభ్యసించారు. అంతేకాక జవహర్లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాదులో స్పేషయల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో విద్యను పూర్తి చేశారు. సాంకేతిక విద్య పట్ల ఎంతో మక్కువతో ముందుండే జమలయ్య డాక్టర్ అందుకోవటం పట్ల చిన్న మునగాల గ్రామస్తులతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు ప్రజాప్రతినిధులు విద్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# భారతీయ జనతా పార్టీ జైపూర్ మండల అధ్యక్షులుగా దూట రాజ్ కుమార్




**మంచిర్యాల జిల్లా, మే 2, సామాజిక తెలంగాణ మంచిర్యాల జిల్లా ( ప్రతినిధి S జెలంధర్ ):**

మంచిర్యాల జిల్లాజైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన దూట రాజ్ కుమార్ భారతీయ జనతా పార్టీ జైపూర్ మండల అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైనారు. బిజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో పార్టీ నిర్మాణానికి,ఎంతగనో కృషి చేసిన రాజ్ కుమార్ ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీకి విధేయుడుగా పని చేయటం వలన రాజ్ కుమార్ ని రెండవ సారి పార్టీ మండల అధ్యక్షులుగా నియమించటం పట్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు రెండవసారి పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కి విధేయుడుగా ఉంటూ నా శక్తికి మించి పార్టీ ని మండలంలో ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తానని అన్నారు. ప్రధాన మంత్రి నరేద్ర మోడి,కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు తెలియజేస్తానాని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు ఒక వరం



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం గ్రామీణ న్యూస్, మే 3**

చౌటుప్పల్ మండలం లోని ఎనగండి తండా గ్రామానికి చెందిన కాట్రోత్ దర్జీ భర్త బాబు కు సీఎం రిలీఫ్ ఫండ్ 33000 వేల రూపాయలు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సహకారంతో మంజూరు కావడం జరిగింది. అట్టి చెక్కును శుక్రవారం రోజున వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కరంటోతు రాజు నాయక్,తాజా మాజీ ఉప సర్పంచ్ పానుగోతు లచ్చు నాయక్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఆంగోతు శ్రీనివాస్ నాయక్,తాజా మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకులు కరంటోతు నీలు నాయక్ ,చందు నాయక్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుమారుడి వివాహానికి హాజరైన దైద రవీందర్



**నకిరేకల్ మే 2 ( సామాజిక తెలంగాణ )**

శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం కొండకింది గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పెరిక ప్రభాకర్ కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వయసేమో చిన్నది ఈ వికలాంగుడి మనసేమో పెద్దది

**సికింద్రాబాద్ గణపతి టెంపుల్ మాజీ చెర్మన్ ఓదెల సత్యనారాయణ వేములవాడకు వచ్చిన శుభ సందర్భంగా గొప్ప మనసుతో కరీంనగర్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు ఓదెల నరేష్ వేములవాడ లోని భీమేశ్వర సదన్ లో సత్యనారాయణ గారికి ఘనంగా సన్మానించారు**



**సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి**

నిన్నటి రోజు సాయంత్రం సికింద్రాబాద్ గణపతి టెంపుల్ మాజీ చైర్మన్ ఓదెల సత్యనారాయణ కుటుంబ సమేతంగా వేములవాడకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ ఘనంగా సన్మానించారు ఎంతోమందికి సేవలు చేస్తూ ఎంతోమందిని ఆర్థికంగా సహాయం చేస్తూ ఎంతోమందికి సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ లో సహాయ సహకారాలు తనవంతుగా సేవలు అందిస్తూ ఓదెల సత్యనారాయణ గారు ఈరోజు వేములవాడకు రావడం చాలా గొప్ప విషయం వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని వికలాంగుడు ఓదెల నరేష్ కోరుతున్నాడు.

## మంజీరా నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**పాపన్నపేట,సామాజిక తెలంగాణ మే-02**

గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన శుక్రవారం ఎల్లాపూర్ గ్రామ శివారులోని మంజీరా నదిలో చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్, తెలిపిన కథనం మేరకు వివరాలు ... మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ శివారులోని మంజీరా నదిలో సుమారు 35 నుండి 40 ఏళ్ల వయసున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం నీటిపై తేలి ఉండటాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించి.పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.మృతదేహం ఒంటిపై నలుపు నీలం రంగు ప్యాంటు మాత్రమే ఉంది.రెండు మూడు రోజుల క్రితం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే ఎస్సై శ్రీనివాస్ గౌడ్,8712657920 సంప్రదించాలని సూచించారు.

## జైపూర్ మండల గ్రామాలను సందర్శించిన డిపిఓ



**మంచిర్యాల జిల్లా,మే 2 సామాజిక తెలంగాణమంచిర్యాల జిల్లా (ప్రతినిధి S జెలంధర్ ):**

మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి జైపూర్ మండలంలోని ఇందారం, టేకుమట్ల, కిష్టాపూర్, వేళల గ్రామపంచాయతీలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ ఎక్కడ ఉండకూడదని క్రమం తప్పకుండా డ్రై వేస్ట్ కలెక్షన్ చేయాలని, నాలిలో పూర్తిస్థాయిలో మట్టి తీయాలని, క్రమం తప్పకుండా రికార్డులను అప్డేట్ చేయాలని, గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అదేవిధంగా నీటి నీ పంపిణీ చేసే ప్రతిసారి బ్లీచింగ్ కలపాలని, క్రమం తప్పకుండా నీటిని పరీక్షించాలని, వేస్ట్ కలెక్షన్ రిజిస్టర్, కంపోస్ట్ నిర్వహణ రిజిస్టర్ నిర్వహించాలని, క్యాష్ ఇన్ హ్యాండ్ త్వరగా గ్రామపంచాయతీ సాధారణ నిధికి జమ చేయాలని , లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం రాత్రి సంభవించిన గాలి దుమారానికి ఎగిరిపోయిన నర్సరీ షేడ్ నెట్ ను సరిచేయాలని, చలివేంద్రంలో వాటర్ క్రమం తప్పకుండా నింపాలని పంచాయతీ కార్యదర్శి గారికి ఆదేశించారు.ఈ పర్యటనలో డి పి ఓ వెంట మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, పంచాయితీ కార్యదర్శులు ఏ.సుమన్, శ్రావణి,ప్రశాంత్, రాకెశ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ నారాయణపూర్ మండలాలకు కృష్ణా జలాలు

**-శివన్నగూడెం రిజర్వాయర్ నుండి రెండు మండలాలకు కృష్ణ నీటిని తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు**

**-నీటిపారుదల శాఖ సమీక్షలు నిర్వహించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మే 3**

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం లోని లక్ష్మాపురం, శివన్న గూడెం రిజర్వాయర్లకు కొనసాగింపుగా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు నీరందించడానికి కావలసిన ప్రణాళికలు సాధ్యసాధ్యాల పై రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు.... చౌటుప్పల్ పట్టణం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జనాభాకు సరిపడా తాగునీరు అందించడంతోపాటు, నారాయణపూర్,చౌటుప్పల్ మండలాల్లోని చెరువులు కుంటలను నింపి భూగర్భ జలాలను రీఛార్జి చేసే విధంగా శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ రెండు మండలాలకు నీటిని తీసుకొచ్చే విషయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యుల సలహాలు సూచనలు తీసుకున్నారు. నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు, చేపట్టాల్సిన పనులపై సమీక్షలో చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి చంద్రమౌళి సత్తిరెడ్డిలతో పాటు, గట్టుప్పల్ డిఈ సురేందర్ రెడ్డి,గట్టుప్పల్ ఏఈ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

## ఈదురు గాలులు అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి.





**రఘునాథపాలెం మే 2 సామాజిక తెలంగాణ.**

పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని అకాల వర్షాల వల్ల దెబ్బ తిన్న పామాయిల్ వంటి లాభసాటి పంటలను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, గత రెండు మూడు రోజులుగా కురిసిన రాళ్లవాన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్ లు నివేదికలు పంపాలని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ ఏప్రిల్ మే నెలలో వచ్చే రాళ్ల వానలకు పంట నష్టం కాకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి మిర్చి మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నారని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవటం లేదని రైతు నష్టపోకుండా ఉండాలంటే వంటకాలు పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ ఫామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవటం లేదని రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం వి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లపుదాసు రాములు మృతి కాంగ్రేస్ పార్టీకి తీరని లోటు

**రాములు పార్థివ దేహానికి నివాళులర్పించిన.... ఎమ్మెల్యే బిఎల్ ఆర్**



**మాడ్గులపల్లి/ నల్గొండ/ మే 2:(సామాజిక తెలంగాణ):-**

మాడుగులపల్లి మండలం చర్ల గ్రామంలో తుదిశ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి అభివృద్ధిని కోరుకునే వల్లపుదాసు రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త వల్లపుదాసు రాములు(79) గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఎండలకు తాళలేక శుక్రవారం మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తోపుచర్ల గ్రామానికి చేరుకొని వల్లపుదాసు రాములు పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతుని భార్య వల్లపుదాసు వేస్తేరా తోపాటు కుమారులు వల్లపుదాసు కోటయ్య, యేసు, సతీష్, లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, గ్రామ పంచా యతీ తాజామాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, గౌని నిరంజన్ వల్లపుదాసు జనార్ధన్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎండలకు తట్టుకోలేక మృతిచెందిన మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపు దాసు రాములు మృతదేహాన్ని బిఆర్ఎస్ నాయకులు షేక్ మౌలాలి, గడ్డం శ్యాంసుందర్ రెడ్డి వల్లపుదాసు ధనయ్య, సోమయ్య, ప్రభాకర్, రవి, ప్రతాప్, సురేందర్,వెంకన్న, తదితరులతో పాటు బీమ్ రావ్ సోల్జర్స్ ఫౌండేషన్ తోపుచర్ల సభ్యులు వల్లపుదాసు ప్రణవ్,శ్రీకాంత్, చంటి, చింటు, రవి, నవీన్ ,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్టు కేసు నమోదు.

**నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్.**



**నల్లబెల్లి, మే02, సామాజిక తెలంగాణ:**

గంజాయి తరలిస్తున్న మహిళ పట్టుబడిన ఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చోటు చేసుకుంది ఎస్సై వడిచర్ల గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 10.30 సమయంలో తమ సిబ్బంది వేణు.రేవంత్. విజయ్. స్వర్ణలత. లతో నల్లబెల్లి బస్టాండు వద్ద పెట్రోలింగ్ చేయుచున్న సమయం లో ఒక మహిళ మమ్ములను చూసి పారిపోతుండగా మేము అ మహిళను అపి విచారించి చెక్ చేయగా ఆమె పేరు బానోతు తులసి బాయ్. భర్త బిచ్య. గ్రామం సోమ్లా తండా. మండలం మల్లంపల్లి. జిల్లా ములుగు. అని తాము వ్యవసాయం చేయటం వల్ల వచ్చే ఆదాయం సరిపోక ఒరిస్సా నుండి గంజాయి తీసుకొచ్చి అవసరం ఉన్న వారికీ ములుగు వరంగల్ లో విక్రయిస్తుంటానని తెలిపిందన్నారు ఇదే క్రమంలో తమ వద్ద ఉన్న గంజాయి ని వరంగల్ మొగిలిచర్ల లో అమ్మటానికి నల్లబెల్లి బస్టాండులో బస్సు ఎక్కి వెళు దామనుకన్న క్రమంలో అట్టి మహిళను పట్టుకొని ఆమె వద్ద నుండి 15000వేల రూపాయల విలువగల గంజాయిని స్వాధీనం చేసుకొని ఆమె పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న ట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

# అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు.





**-బి ఆర్ ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి.**
**-కాకా కుటుంబాన్ని విమర్శించే స్తాయి బిఆర్ఎస్ కి లేదు.**

**సామాజిక తెలంగాణ**
**క్యాతనపల్లి మున్సిపాలిటీ మంచిర్యాల జిల్లా.**
తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటినుండి చెన్నూర్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి అని గుర్తుచేస్తూ.. మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి నియోజక వర్గంలో ఉన్న వార్డు స్థాయి నుండి మున్సిపాలిటీల వరకు ప్రతి ఒక్కరికీ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్న కూడ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.గతం ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శిలా పలకాలకు కొబ్బరికాయలు కొట్టిన పెండింగ్ ప్రాజెక్టులను,క్యాతనపెల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంను నిధులు తీసుకొచ్చి పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే వివేక్ దేనన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ,సన్న వడ్లకు క్వింటాలుకు 500/ సహాయం,రేషన్ కార్డు లబ్ధి దారులకు సన్నబియ్యం పంపిణీ,500/రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ,తెలంగాణ యువతకు రాజీవ్ యువ పథకం లాంటి ఆకర్షనీయమైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలంగాణను,అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గురించి స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రజలకు ఎక్కడ దూరమవుతామేమో అనే అక్కసుతో లేనిపోనివి కల్పించి ప్రభుత్వమ్మీద, చెన్నూర్ ఎమ్మెల్యే మీద దుష్ప్రచారాలు చేస్తున్నారనేది ముమ్మాటికీ నిజమన్నారు.పారిశ్రామిక వేత్త ఐన ఎమ్మెల్యే పరిశ్రమలను స్థాపించడం ఆయన వృత్తిలో భాగం. ఈ సందర్భంగానే రాబోవు రోజుల్లో చెన్నూర్ నియోజకవర్గంలో పరిశ్రమను స్థాపించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో,చెన్నూర్ నియోజకవర్గంను మోడల్ నియోజక వర్గంగా చెప్పారు,ఆ దిశగా రానున్న రోజుల్లో చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ..గతంలో ఇచ్చిన హామీని గుర్తుచేశారు.ప్రజలకుచెందే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఏవైనా అవకతవకలు జరిగినట్లు ప్రజలు భావిస్తే ఎమ్మెల్యే న కాని,మున్సిపల్ కార్యాలయ సిబ్బందినీ కానీ,ఇంకా అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నాయకులను ఎప్పుడైనా సంప్రదించవచ్చు,ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వసంక్షేమ పథకాలలో ఎలాంటి అవినీతి లేకుండా నిజమైన అర్హులకు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.గతంలో సింగరేణి కార్మికులకు పెన్షన్ విదానాన్ని అమలు చేసిన ఘనత గడ్డం వెంకట స్వామి దేనని తెలిపారు. రిటైర్ కార్మికులకు అప్పటి నుండి ఇప్పుటి వరకు వస్తున్న చాలి చాలని పెన్షన్ సరిపోవడం లేదనే విషయాన్ని గమనించిన కాకా మనవడు అయినా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశి క్రిష్ణ పెన్షన్ పెంపుదల అమలయ్యే విషయంలో పార్లమెంటులో కూడ చర్చించి పెన్షన్ పెంచే దిశగా ఆయన బాధ్యతగా,కార్మికుల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.అంతేకాని బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మి మోసపోవద్దని కోరారు.కాకా కుటుంబం అంటేనే అవినీతి లేని కుటుంబని ప్రజలందరికీ తెలుసని, నిన్నటిదాకా కాంగ్రెస్ పార్టీ లో ఉండి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన ఒక నాయకుడు ఇప్పుడు పార్టీ మారి కాంగ్రెస్ పార్టీ ని,చెన్నూర్ ఎమ్మెల్యే నీ విమర్శించడం తనస్తాయి కాదని గుర్తు చేస్తూ,కాక కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఇకముందు ప్రజలు నమ్మరని తెలుసుకొని మాట్లాడాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెప్తారని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ,పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పలిగిరి కనకరాజు,బత్తులశ్రీనివాస్ ,రామకృష్ణ, బాలకృష్ణ ,మల్లేష్, భాస్కర్,మహిళా నాయకురాళ్ళు పుష్ప, శారద,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుకు ఇబ్బందులు లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు



**మంచిర్యాల జిల్లా ,మే2, సామాజిక తెలంగాణ మంచిర్యాల జిల్లా( ప్రతినిధి S జెలంధర్ ):**
మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా శుక్ర వారం నాటికి 332 కేంద్రాలు ప్రారంభించి, 154 కేంద్రాల ద్వారా 33,740.120 టన్నుల ధాన్యం (3818) రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 13.43 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగింధని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతీలాల్ శుక్రవారం తెలియజేశారు.నిత్యం 4000 - 6000 టన్నుల ధాన్యం ఖాంటా చేసి (155) లారీల ద్వారా (1600 - 3000) టన్నుల ధాన్యం (26) కరీంనగర్ మిల్లులు, (16) మంచిర్యాల మిల్లులకు ధాన్యం తరలించి రైతులు పండించిన ధాన్యం నష్టం పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ప్రతి రోజు 3 నుంచి 5 కోట్ల రూపాయలు రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేయించడం జరిగిందని,రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలు వద్దకు ఎఫ్ ఏ క్యు ప్రకారం తీసుకుని రావాలని, అకాల వర్షాలు కురస్తే కేంద్రాల్లో అందుబాటులో ఉన్న టార్పలిన్ వాడుకోవాలనీ ధాన్యం కొలతలు పరిక్షించి గ్రేడ్ ఎ, కామన్ నిర్ణయించుకోవాలి అని, ఆవిధంగా మంచి ఫలితాలు పొందడానికి అవకాశం ఉందని గమనించాలనీ మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతీలాల్ తెలియజేశారు.

## యాదగిరిపల్లి గ్రామంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**మిర్యాలగూడ ప్రతినిధి// మే 2:(సామాజిక తెలంగాణ):-**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు ఈ దేశ నిర్మాణానికి పునాదులు వారి హక్కులు కాపాడుకోవడమే నిజమైన మేడే ఉత్సవానికి అర్థం. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి. కావాలి గీసే వాడికే చెట్టు కావాలి అనే నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిపి 4500 మంది అమరులైన ముక్క బోని పోరాటం జరిపి నా చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని వారన్నారు ఆనాడు పది లక్షల ఎకరాలు పంచిన చేసినా చరిత్ర. కమ్యూనిస్టు పార్టీ కుందని వారన్నారు. నేటికీ పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పట్ల అనునిత్యం ప్రజా పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తున్నారని వారు అన్నారు ఎర్రజెండా ద్వారానే ప్రజా పోరాటాలు చేసి వారి హక్కులు కాపాడుతున్నారని అన్నారు.

## హజ్ యాత్రికులను సన్మానించిన



**ఈద్గా కమిటి (సామాజిక తెలంగాణ) మే 2**
జన్నారం మండల కేంద్రం నుండి హజ్ యాత్ర నిమిత్తం మక్కా, మదీనకు బయలుదేరుతున్న ఇద్దరు మొహమ్మద్ అక్బర్, రవూఫ్ లను శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఈద్గా కమిటీ సదర్ మొహమ్మద్ రజాక్, వైస్ సదర్ అజ్ హార్, క్యాషియర్ మోసిన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల మహమ్మదీయ మస్జీద్ ఆవరణంలో శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదీయ మస్జిద్ సదర్ షమీమ్ పటేల్, జామ మస్జిద్ సదర్ మహమూద్, మదీనా మస్జిద్ సదర్ షేక్ షమీం (ఫారెస్ట్ డిపార్ట్మెంట్), మస్జిద్ కమిటీ మెంబర్లు వసీం, రియాజ్, అజీమ్, పసివుల్లా, అంజద్, షాకీర్, మాక్సూద్ అలీ తో పాటు ఫజల్ ఖాన్ అలాగే ముస్లిం మత పెద్దలు పాల్గొని వీరి హాజ్ యాత్ర క్షేమంగా జరగాలని ప్రార్థించారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో అవకతవకలు.

**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం**



**సామాజిక తెలంగాణ క్యాతనపల్లి మున్సిపాలిటీమంచిర్యాల జిల్లా**
క్యాతనపల్లి మున్సిపాలిటీలో నిరు పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవకతవకలు జరిగాయని ఇటీవల విడుదల చేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులిస్టు ద్వారా తెలుస్తుందనే విషయంపై బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్స్,నాయకులు శుక్రవారం జిల్లా పాలనాదికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. సంబంధిత అధికారులతో మరోసారి రీ సర్వే చేపట్టి ఇళ్ళులేని నిజమైన పేదవారినీ అర్హులుగా గుర్తించి వారికే కేటాయించాలని ఈ సందర్భంగావారు కోరారు .

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరిని సస్పెండ్ చేసిన.

**మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు.**



**దుగ్గొండి, మే02, సామాజిక తెలంగాణ:**
వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం పొనకల్ గ్రామానికి చెందిన బోరగాని రమేష్. బోరగాని మణికంఠ.లను ఇద్దరిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు తెలిపారు వారు మాట్లాడుతూ వీరిద్దరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను అసభ్య పదజాలం తో దూషించినందుకు గతంలో పలుమార్లు హెచ్చరించడం జరిగింది, అయినా వారి తీరు మారక పోవడంతో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ పొనకల్ గ్రామ కమిటీ తీర్మానం చేయగా దానిని మండల కాంగ్రెస్ కమిటీ ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది, ఈరోజునుండి వారిద్దరికీ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## షాదిముబారక్ చెక్కును అందజేసిన సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పాటిల్



**సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు మే 2**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామ నిరుపేద మైనార్టీ కుటుంబానికి షాదీముబారక్ చెక్ అందచేసిన మనసున్న గొప్ప నాయకుడు సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పటేల్ నల్లంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కాజామియా కుటుంబసభ్యులకు షాదిముబారక్ చెక్ అందచేశారు అలాగే గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్న తన వద్దకు తీసుకువస్తే వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు మంత్రిదామోదర్ గారీ దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్క సమస్యను తీర్చడానికి సిద్ధంగా ఉన్నానని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని గ్రామ ప్రజలకు పార్టీలకతీతంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సేవ చేయడానికి నా వంతు సాయశక్తులకు కృషి చేస్తానని తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో సోసైటీ చైర్మన్ నాగిశెట్టి పాటిల్ రాయికోడ్ ఎం ఆర్ వో పాల్గొన్నారు

## అకాల వర్షానికి భీమారం మండల కేంద్రంలో భారీ ఆస్తి, పంట నష్టం.



**సామాజిక తెలంగాణ, మంచిర్యాల జిల్లా, భీమారం మండలం ప్రతినిధి.**
మంచిర్యాల జిల్లా, భీమారం మండల లో గురువారం రాత్రి భారీ ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. ఈ ఈదురు గాలుల ప్రభావానికి మండల కేంద్రంలోని బూరుగుపల్లి, కాజిపల్లి, నర్సింగాపూర్ మొదలగు గ్రామాలలో ఇండ్ల పైకప్పులు, రేకులు ఎగిరిపోయి భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. పెద్ద సంఖ్యలో చెట్లు విరిగిపడి రోడ్డుపై, విద్యుత్ తీగలపై పడడం వలన భీమారం మండలం మొత్తం అంధకారంలోకి వెళ్ళిపోయింది. విద్యుత్ శాఖ అధికారులు ఎంతో శ్రమించి కొంత వరకు విద్యుత్ ను పునరుద్ధరించారు. రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చెట్ల కొమ్మలను అధికారులు తొలగించారు. ఈదురు గాలులు మరియు వడగళ్ల ప్రభావానికి వరి పంటకు, మామిడి పంటకు తీవ్ర నష్టం ఏర్పడినది. ఆరబెట్టిన వరి ధాన్యం తడిసిపోయినది. అకాల వర్ష ప్రభావం వలన ఆస్తి నష్టం, మరియు పంట నష్టము కలిగిన బాధితులను ఆదుకోవాలని, అధికారులు పంట నష్టం మరియు ఆస్తి నష్టం ను అంచనా వేసి వారికి నష్టపరిహారాన్ని అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ గా నియమితులైన మద్దిశెట్టి సామేలు.



**సామాజిక తెలంగాణ న్యూస్ మే 2 సరోజినాపురం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో వారి ఇంటి దగ్గర కలిసీన ఇల్లందు మండలం వాసులు జక్కుల పూలమ్మ, జక్కుల కృష్ణ, ధారావత్ బాలాజీ, పలగాని శ్రీనివాసరావు గౌడ్, పొనక రాందాస్, రాజులపాటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.
మద్దిశెట్టి సామేలు,
అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్.

## గాలివాన బీభత్సానికి తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులు.



**నల్లబెల్లి,మే01, సామాజిక తెలంగాణ :**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో బుధవారం సాయంత్రం కురిసిన గాలి వానకు మండలంలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు సుమారు 200 ఎకరాల మామిడి తోటల లోని కాయలు నేల రాలాయి అసలే ఈ ఏడాది అంతంత మాత్రమే కాసిన మామిడికాయలు అకాల వర్షాలకు నేలరాడంతో తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతులు వాపోయారు కన్నారావుపేట గ్రామానికి చెందిన నవీన్ అనే రైతు 9 సంవత్సరాల నుండి ఏటా 40



ఎకరాలు మామిడి తోట కౌలుకు తీసుకొని ప్రతి సంవత్సరం 14, 15 లక్షల పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నా డు గత ఐదు సంవత్సరాల నుండి మామిడికాయలు కోసే 10,15 రోజుల ముందే ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాల కారణంగా ఏటా 6 లక్షల నుండి , 7 లక్షల వరకు నష్టం వస్తుందని అప్పులు తెచ్చి కౌలుకు సాగు చేశామని పంట చేతికి వచ్చే టైములో అకాల వర్షాలకు పంట నేలపాలు అయిపోయిందని రైతులు వాపోయారు ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు చెప్పుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని ఈసారైనా ప్రభుత్వం అధికారులు. అధిక అధికార పార్టీ నాయకులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మామిడి రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## అకాల వర్షాలకు ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యం.

**నల్లబెల్లి, మే02,సామాజిక తెలంగాణ :**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఐకెపి కేంద్రాల్లో రైతులకు టార్ఫాలిన్. పరదాలు. సకాలంలో అందించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోతున్నామని నల్లబెల్లి మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఐదు రోజుల క్రితం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉంచిన ధాన్యం తడిసి ముద్దయిందని సకాలంలో అధికారులు పరదాలు అందించి ఉంటే ధాన్యం తడవకుండా ఉండేది అన్నారు ఐకెపి కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వానికి,తెలంగాణ ప్రజాప్రభుత్వం ఒక దిక్సూచి:సి.పెంటన్న యాదవ్

**సామాజిక తెలంగాణ న్యూస్ మే 2 పెద్దమందడి**
కుల గణనను చేపట్టాలని ఎఐసిసి అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేయడం,అలాగే కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో కుల గణన హామీ ఇవ్వడం అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా కుల గణన చేపట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టనున్నట్లు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సి.పెంటన్న యాదవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్.అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానం ద్వారా నిమ్న వర్గాల ప్రజలు జీవితంలో అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుల గణనకు ఎప్పుడు సానుకూలంగానే ఉంది, శాస్త్రీయమైన కులగణన జరుగుతే వెనుకబడిన వర్గాలకు ఆర్థిక ,సామాజిక లాభాలు అందుతాయని రాహుల్ గాంధీ నమ్మకం. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కుల గణన చేపట్టాలని సంకల్పం ఉన్నందుకు రాహుల్ గాంధీ ని అభినవ అంబేద్కర్ గా




పేర్కొన్నారు. గట్టు మన్యం మాట్లాడుతు, కుల గణన ద్వారా శాస్త్రీయ పద్ధతిలో అన్ని కులాల వివరాలను సేకరించి విద్య, ఉద్యోగ, ,రాజకీయ రంగాలలో వారి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాలని ఉద్దేశంతో ప్రతి వర్గానికి సంబంధించిన జనాభా వివరాలు వెలుగులోకి వచ్చి, ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడి ఉన్న వారికి సరైన ప్రాతినిధ్యం లభించనుందని వివరించారు.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంకల్పంగా తీసుకున్న కుల,గణన అంశం సామాజిక న్యాయ సాధనకు ముఖ్యమైన పాదస్థంభంగా నిలుస్తుందని చెప్పారు. రిజర్వేషన్లు కేవలం ప్రభుత్వ రంగానికి మాత్రమే పరిమితం కాకుండా, ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ రాయితీ పొందే పరిశ్రమల్లో కూడా అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు విద్యా హక్కు చట్టం ప్రకారం సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల నుండి అధికారంలో ఉంటూ కులగణన ప్రస్తావన ఎత్తలేదు అని అన్నారు. ఈ కార్యాక్రమంలో, సి పెంటల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దమందడి,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి,మాజీ సర్పంచ్ గట్టు మన్యం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కుల గణన నిర్ణయం చారిత్రాత్మకం

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్**

**దుబ్బాక- సామాజిక తెలంగాణ న్యూస్ మే 2**
దేశంలో జన గణనతోపాటు కుల గణన చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గ నిర్ణయం చారిత్రాత్మకమైనదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు.కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల దుబ్బాకలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు గొల్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు కులగణన చేపట్టలేదని, నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశం లోని అట్టడుగు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను వారికి చేరువ చేసేందుకు కుల గణన చేపట్టనుందని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా సర్వేలు చేపట్టి ప్రజల్లో అనేక రకమైనటువంటి అనుమానాలు ఆందోళనకు అవకాశం కల్పించిందని, ఆ సర్వేల్లో ఎక్కడ కూడా పారదర్శకత లేదని ఈ నేపథ్యంలో దేశంలోని ప్రజల అభిప్రాయం మేరకు సామాజిక సామరస్యాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయించడం మంచి పరిణామం అన్నారు.దేశంలో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థ రాజకీయాలకు



తెర లేపాయని దాన్ని రాజకీయ అస్త్రంగా మలుచుకొని ప్రజల్లో ఆందోళన రేకెత్తించేందుకు కుట్రలు పన్నాయని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దేశ ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కుల గణన నిర్ణయం తీసుకున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చినప్పటినుండి కుల గణనకు వ్యతిరేకంగా ఉందని వారు అధికారం కోల్పోయిన తర్వాత, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన పేరుతో దేశంలో అనేక రకమైన కుట్రలు చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.తాజాగా కులగణనపై కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకోలేదని, గత సంవత్సరం కేంద్ర హోంశాఖ మంత్రి సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారని అందుకు అనుగుణంగానే ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట మల్లారెడ్డి, వెంకట్ గౌడ్, సుంకోజు ప్రవీణ్ కుమార్, గాజుల భాస్కర్, గవ్వల రమేష్, ఆకుల నరేష్, రమణారెడ్డి, బద్రి, నిహాల్ గౌడ్, పుట్ట వంశి, మెరుపుల సాయికుమార్ గౌడ్, నిమ్మ యాదయ్య, పరశురాములు యాదవ్, నాగరాజు, కారంపూరి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి.

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్**
**-మల్లాపూర్ మండల జూనియర్ కలశాల,మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలపై కోరుట్ల ఎమ్మెల్యే అసంతృప్తి.**
**-పరీక్ష ఫలితాలపై కోరుట్ల లో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**

**జగిత్యాల సామాజిక తెలంగాణ న్యూస్ మే 2**
విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన గురుతరమైన బాధ్యత అధ్యాపకులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.
శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత



సాధించకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నా విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషించాలన్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాపకులను ఆయన మందలించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవని పలువురు అధ్యాపకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని ఈసందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ,కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in